మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 7 - జూన్ - 2025 : పేజీలు 12





## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం. జూన్ 06 మనంన్యూస్ ప్రతినిధి :** శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం వద్దనున్న నాసిన్ కేంద్రంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘన స్వాగతం

మిగతా 2లో

## ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన



**బొమ్మనహల్ జూన్ 6 మనంన్యూస్ :** మండలంలోని శ్రీధరగట్ట గ్రామంలో వాల్మీకి పెద్దలు, వాల్మీకి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహర్షి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజర య్యారు. తొలుత సంప్రదాయబద్ధంగా అర్చకుల చేత పూజా కార్యక్రమాలు చేయించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ గ్రామ వాల్మీకులు పూల మాలతో సాల్వతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం

మిగతా 2లో

## ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల ప్రేమగా పలకరించాలి

- వైద్యులు, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలి
- ప్రతి ఒక్కరి ప్రవర్తన బాగుండాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 6 మనం న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహ పూర్వకంగా మెలగాలని, ప్రతి ఒక్కరి ప్రవర్తన బాగుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో

మిగతా 2లో

## మంత్రి సవితమ్మ సూపర్

**గోరంట్ల, జూన్ 06 మనంన్యూస్ :** అధికార మత్తు తలకెక్కితే తన..మన అనే భేదం ఉండదు. అహంకారంతో.. వెన్నంటి నిలిచి తన ఉన్నతికి జీవితాలను ధార బోసిన వారిని సైతం తృణప్రాయంగా త్యజిస్తారు కొందరు ప్రబుద్ధులు ఇంకొందరు మాత్రం ఎంత ఎదిగినా ఒదిగే ఉంటారు.. అధికారాన్ని సేవగా భావిస్తారు. ఈ కోవలోకే వస్తారు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత. మంత్రిగా బాధ్యతలు చేపట్టినా... చుట్టూ మందీమార్బలం ఉన్నా...

మిగతా 2లో



### రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల బ్రాండ్

# శాశ్వతంగా ఉండేలా చేస్తాం







రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిలో పరిటాల అనే ఒ బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా పని చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తో పాటు ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఊరేగింపుగా కక్కలపల్లి టమోటా మార్కెట్ వరకు వచ్చారు. అనంతరం ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి వేలాదిమంది కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

- ✦ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ✦ కక్కలపల్లి టమోటా మార్కెట్ లో అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం
- ✦ రాప్తాడు నుంచి భారీ ఊరేగింపుతో ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ఆహ్వానం
- ✦ త్వరలోనే రాప్తాడుకు వ్యవసాయ మార్కెట్ యార్డు తీసుకొస్తాం.. పరిటాల సునీత
- ✦ రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలన్న పరిటాల శ్రీరామ్

**రాప్తాడు, జూన్ 6, మనం న్యూస్:** ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నూతన మార్కెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంట సాగు ఉందని.. అయితే ఎంత ఖర్చు పెట్టి పంటలు సాగు చేసినా సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతుంటారన్నారు. ఇలాంటి సమయంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు చొరవ తీసుకుని రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కూర్చుని ఉండకుండా నిరంతరం హార్టీకల్చర్, వ్యవసాయశాఖ అధికారులను

మిగతా 2లో

### తమ భూమికి బిఎస్ఎఫ్ జవాన్‌కి

# ఎలాంటి సంబంధం లేదు

- ➲ సోషల్ మీడియాలో ఫేక్ వీడియో పెట్టిన నరసింహ మూర్తిపై చర్యలు తీసుకోండి
- ➲ బాధిత కుటుంబ సభ్యులు అభ్యర్థన



**అమరాపురం,జూన్ 06,మనం న్యూస్:** అమరాపురం మండలం,శివరం గ్రామంలో తాము అనుభవిస్తున్న పట్టా భూమి విషయమై ఇటీవలే హాలుకురు పంచాయతీ,ఉదు గూరు గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ వీరజవాన్ నరసింహమూర్తి సోషల్ మీడియాలో ఫేక్ వీడియో పెట్టి రెవెన్యూ అధికారులను బురుడి కొట్టించాడని బాధిత దళిత కుటుంబానికి చెందిన అనాథ మహిళలు తెలిపారు.వారు తమకు జరుగుతున్న అన్యాయం పట్ల శివరం గ్రామానికి చెందిన నరసింహోప్ప కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా సిఎం చంద్రబాబు నాయుడు,డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐ టి,విద్యశాఖ మంత్రి లోకేష్ బాబు,జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు లను అభ్యర్థిస్తున్న వీడియో సంచలం రేపింది.ఆ వీడియో సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శివరం గ్రామానికి చెందినదళిత సంజీవప్పకు శివరం పొలం సర్వే నంబర్ 366 - 2లో 4 - 30 ఎకరములు భూమిని 1930లో బ్రిటిష్ ప్రభుత్వం డి.పట్టా ఇవ్వడం జరిగిందన్నారు.ఆ డి.పట్టా కూడా తమ దగ్గర ఉందన్నారు.మా తాత సంజీవప్ప

మిగతా 2లో

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



పలికారు. శుక్రవారం ఉదయం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారా మన్ కురాష్ట్రఆర్థిక,ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాద పూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛంతోపాటునంది విగ్రహాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు. అలాగే రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథిలు కూడా నిర్మలా సీతారామన్ కు స్వాగతం పలికారు.



## ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గొప్ప వ్యక్తి, సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి రామాయణాన్ని రాసి శ్రీరాముని చరిత్రను యావత్ ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి అన్ని యుగాల్లో పూజనీయుడని అన్నారు. యావత్ మానవాళి ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు, వాల్మీకి కుటుంబసభ్యులు, టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, కొత్తపల్లి మహీంద్రా, టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సవితమ్మ సూపర్

తనవారికి, తనను అందలం ఎక్కించిన నియోజక వర్గ వాసులకు మంత్రి సవిత ఎన్నడూ దూరం కాలేదు. సమయం దొరికిన ప్రతిసారీ అక్కా... అన్నా... అంటూ ఆప్యాయంగా వాళ్ల ఇళ్లకి వెళ్లి... వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అందరితోనూ మా సవితమ్మ... మా రామచంద్రారెడ్డి బిడ్డ... అని దీవెనలు అందుకుంటున్నారు. శుక్రవారం ఉదయం గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామానికి వస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు స్వాగతం పలుకడానికి మంత్రి సవిత వచ్చారు. కేంద్రమంత్రి రావడానికి ఇంకా సమయం ఉండడంతో, రోడ్డు పక్కనే ఉన్న చిన్న హెూటల్ కు వెళ్లారు. మంత్రిని అనే అహం చూపకుండా అందరితో కలిసి టిఫిన్ చేశారు. అన్నా... వ్యాపారం బాగుందా... కూటమి ప్రభుత్వమిస్తున్న ఉచిత గ్యాస్ అందుతుందా.. ? అంటూ హెూటల్ యజమానిని ఆప్యాయంగా పలుకరించారు. అక్కడ టిఫిన్ చేస్తున్నవారితోనూ మాట్లాడారు. స్వయాన రాష్ట్ర మంత్రి తమ హెూటల్ కు వచ్చి టిఫిన్ చేయడమే కాకుండా యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటుంటే, ఆ హెూటల్ యజమాని, ఆయన సతీమణితో పాటు స్థానికులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. మంత్రి హెూదాలో ఉన్న కూడా సవిత సింప్లిసిటీని చూసి.. మా సవితమ్మ సూపర్ అంటూ పొగడకుండా ఉండలేకపోయారు. ఎంత ఎదిగినా మా సవితమ్మ మారలేదంటూ ఉప్పొంగిపోయారు.




## రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా చేస్తాం

సమన్వయం చేసుకుని గ్రామాల్లో పర్యటించాలన్నారు. ఏప్రాంతంలో ఎక్కువగా ఏ పంట సాగు చేస్తున్నారో అక్కడ దిగుబడులు ఇతర ప్రాంతాలకు ఎలా తరలించాలన్నది సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు జగన్ని గద్దె దించేందుకు ఏ విధంగా పోరాటం చేశారో.. ఇప్పుడు రైతుల కోసం అదే తరహాలోనే పని చేయాలన్నారు. గతంలో ఉన్న వారు సరిగా పని చేయలేదు కాబట్టే మీకు ఇప్పుడు అవకాశం వచ్చిందన్నారు. మీకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం ఎప్పటికీ ఉంటుందని.. రైతుల కోసం పని చేయాలని శ్రీరాం సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పుడు మార్కెట్ యార్డ్ కమిటీలో స్థానం దక్కిన ప్రతి ఒక్కరూ ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా పని చేయాలన్నారు. గతంలో ఎక్కువ మంది పోటీ ఉండటం వలన చివరి వరకు కమిటీ ఏర్పాటు కాలేదని.. చివర్లో పదవులు ఇచ్చినా.. సమయం తక్కువగా ఉండటం వలన సరిగా పని చేయలేకపోయారన్నారు. ఇప్పుడు మీకు నాలుగేళ్ల సమయం ఉంటుందని.. కచ్చితంగా రైతులకు ఉపయోగపడే విధంగా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంటలు సాగు ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా మార్కెట్ యార్డ్ అవసరం అన్నారు. గొందిరెడ్డిపల్లి దగ్గర 30ఎకరాల స్థలం ఉందని.. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామన్నారు. కచ్చితంగా త్వరలోనే మార్కెట్ యార్డు వస్తుందని..అప్పటి వరకు రాప్తాడులో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులంతా నిరంతరం రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించాలని.. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలన్నారు. ఒక రైతుకు ఒక పంటలో బాగా లాభం వస్తే.. మిగిలిన వారు కూడా ఒకే సమయంలో ఒకే రకమైన పంటలు వేయడం వలన గిట్టుబాటు ధరలు ఉండటం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి.. రైతులకు ఏం కావాలన్నది తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా వాటిని ఎంపీ సాయంతో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గతంలో ఫ్యాక్షన్ ప్రాంతంగా ఉన్న రాప్తాడుకు ఓ వైపు హంద్రీనీవా, మరోవైపు పీఏబిఆర్ నీరు తీసుకొచ్చి రైతులు పంటలు పండించుకునే విధంగా చేశామన్నారు.ఇప్పుడు రాప్తాడు వ్యవసాయంలో అగ్రగామిగా ఉందని రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని.. పరిటాల అనే బ్రాండ్ గుర్తుండేలా పనులు ఉంటాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. మరోవైపు ప్రమాణస్వీకారం అనంతరం ఛైర్మన్ సుధాకర్ చౌదరి, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూపరిటాలకుటుంబాన్నితమజీవితంలోమర్చిపోమని... రైతుల కోసం శక్తివంచనలేకుండాపనిచేసిప్రభుత్వానికిమంచిపేరు తీసుకొస్తామన్నారు...

## ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల ప్రేమగా పలకరించాలి

అందించే వైద్య సేవల మీద ఆర్టిజిఎస్ ద్వారా తీసుకున్న ఫీడ్బ్యాక్ పై జిల్లాలోని పి.హెచ్.సి, యు.పి.హెచ్.సి, ఎన్టీఆర్ వైద్య సేవ హాస్పిటల్స్ డాక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీ వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా, మీకు అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా ఇచ్చారా లేదా బయటకు రాసి ఇస్తున్నారా, ఇటీవల వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళినప్పుడు డాక్టర్ గారు మిమ్మల్ని పరీక్షించారా అంటూ పలు ప్రశ్నలను ప్రజలతో ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది ప్రొఫెషనల్ గా ఉండాలని, ప్రవర్తన మంచిగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వైఖరి మార్చుకొని స్నేహ పూర్వకంగా మెలగాలని, ఆసుపత్రి సిబ్బందితో కూడా మాట్లాడి వారికి ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ఆసుపత్రిలోని ఫార్మసిస్టులను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. మీ కార్యాలయంలో మీరు ఎలా మాట్లాడుతారు మీకు తెలిసి ఉంటుందని, ప్రతి ఒక్కరూ మంచిగా ప్రవర్తించాలన్నారు. ఆయా ప్రశ్నలకు సంబంధించిన ఫీడ్బ్యాక్ పై ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. ఏ ఆసుపత్రిలో పరిశీలన జరుగుతుందో తెలియదని, క్షేత్రస్థాయిలో రియాలిటీని తనిఖీ చేయడం జరుగుతుందని, అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పి.హెచ్.సి, యు.పి.హెచ్.సి, ఎన్టీఆర్ వైద్య సేవ హాస్పిటల్స్ డాక్టర్లు పాల్గొన్నారు.

## తమ భూమికి బిఎస్ఎఫ్ జవాన్‌కి ఎలాంటి సంబంధం లేదు

మరణించిన తర్వాత మా నాన్న లు సబ్ డివిజన్ చేసుకుని సదరు భూమిని అనుభవిస్తున్నారన్నారు.ఇదిలా ఉండగా ఇటీవలే కాలంలో ఉదుగూరు గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ నరసింహామూర్తి సోషల్ మీడియాలో ఫేక్ వీడియోను పెట్టి అధికారులను నమ్మించేలా చేసాడని సంజీవప్ప మానవరాళ్లు అనాథ మహిళలు లక్ష్మమ్మ, పాతమ్మ,గిరియమ్మ, రంగమ్మ, గంగమ్మలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవాన్ పెళ్లి చేసుకున్న మామ కర్ణాటక రాష్ట్రం, గోపాల్ కాలనీ గ్రామంలో నివసిస్తున్నారన్నారు. మీది ఉదుగూరు గ్రామం, మాది కే.శివరం గ్రామ మన్నారు. ఈ భూమికి మీకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మా తాతకి బ్రిటిష్ ప్రభుత్వం 1930 సంవత్సరమునందు డి పట్టా మంజూరు చేసార న్నారు.మా తాత సంజీవప్ప మరణించిన తర్వాత, మా నాన్న నరసింహప్ప అన్నదమ్ములు సబ్ డివిజన్ చేసుకుని సదరు భూమిని అనుభవిస్తునా న్నరన్నారు. సబ్ డివిజన్ కు సంబందించిన కాఫీ కూడా తమ దగ్గర ఉన్నదన్నారు. మా నాన్నలు చనిపోయిన తర్వాత ,మా అమ్మకు ప్రభు త్వం పట్టాదార్ పాస్ బుక్, వన్ బి ఇవ్వడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగాజవాన్మామవారుఫేక్పట్టా చేయించుకుని మా భూమిని కబ్జా చేశారని వారు వివరించారు. జవాన్ బావకు కర్ణాటక రాష్ట్రంలో కూడా ప్రభుత్వం డి పట్టా ఇచ్చిందన్నారు. అక్కడ ఆ భూమిలో వక్క తోట పెంచినారన్నారు .అలాగే మీ బావకు కుమారులు లేరని ఫేక్ వీడియో పెట్టారన్నారు .ఈ ఫేక్ వీడియోలో కదురప్పకు కుమారులు లేరని తప్పుడు ప్రచారం చేసారన్నారు. కదురప్పకు కుమారులు ఉన్నారని, ముగ్గురు కుమార్తెలు కూడా ఉన్నారన్నారు. ఆ కుమార్తెలలో జవాన్ కూడా ఒక కుమార్తెను పెళ్లి చేసుకున్నారన్నా రు. ఇలాంటి ఫేక్ వీడియో పెట్టి మాలాంటి భర్తలు లేని నిరుపేద, అనాథ మహిళ లను, పిల్లలకు బిఎస్ఎఫ్ జవాన్ అన్యాయం చేస్తున్నారని వారు బోరున విలపించారు. 95 సంవత్సరాలనుంచిమాభూమిని సాగు చేస్తున్నా మన్నారు .కావున రాష్ట్ర ముఖ్యమంత్రి, డెప్యూటీ సిఎం,మంత్రి,జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే తదితరులుస్పందించిశివరం గ్రామంలో విచారించి మాకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం





**పుట్టపర్తి జూన్ 6 మనంన్యూస్ :** పుట్టపర్తిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయండి పల్లె సింధూర రెడ్డిపుట్టపర్తిని పర్యాటకంగా అభివృద్ధి చేయ డమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా నేడు ప్రముఖ జయాలుకాస్ జ్యువలరీ కంపెనీ ప్రతినిధులు కోటి రూపాయలతో పలు అభివృద్ధి కేషన్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారని. వాణిజ్య సంస్థల సామాజిక బాధ్యత నిధి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రముఖ కంపెనీలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.శుక్రవారం పుట్టపర్తి లోని జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అధ్యక్షతన జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు టూరిజం ఇరిగేషన్ జిల్లా అధికార యంత్రాంగంతో పుట్టపర్తి అభివృద్ధిపై సమీక్ష

- సత్య సాయి బాబా నడయాడిన చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్దుదాం
- జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో పుట్టపర్తి అభివృద్ధిపై జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సమావేశం నిర్వహించారు.భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తమ వంతు చేయుత నివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను ఎమ్మెల్యే కోరారు. పుట్టపర్తిని పర్యాటకంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా ప్రకృతభంగా సత్య సాయిబాబా నడవడానికి చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్ది ఫుట్పాత్తులు లైటింగ్స్ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పార్కులు వంటివి అభివృద్ధి పనులకై శ్రీకారం చుడుతున్నామని తెలియజేశారు.

# బాపూజీ నగర్‌లో మునిసిపల్ చైర్ పర్సన్ వార్డు పర్యటన



హిందూపురం టౌన్ జూన్ 7 మనం న్యూస్ : హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో బాపూజీ నగర్ నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ నగర్‌లో వీధి వీధి తిరిగి రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యలను పరిశీలించాము. త్వరలోనే క్రొత్త రోడ్లు, కాలువలు, స్ట్రీట్ లైటింగ్, మరియు నీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని, చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వలన కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయి కాలువనీరురోడ్లపైకి రావడం వలన ప్రజల ఎదరూ అనారోగ్యానికి గురవుతున్నారని, అందు వలన అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్‌సతీష్ కుమార్, రాఘవేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షుడుప్రెస్‌వెంకటేష్, టీడీపీ నాయకులు సుమో సీనా, నూరుల్లా, ప్రవీణ్, రాజు, రవి, మహేష్, చిరంజీవి, వెంకటేష్, రియాజ్, నాని, ఎమ్.ఈ. దస్తగిరి, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.ఈ. జనార్ధన్, ఏ.సి.పి. చంద్రమ్మ, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, బూత్ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# హెచ్చెల్సి మరమ్మత్తుతో రైతు కడగండ్లకు శాశ్వత పరిష్కారం

– రూ.35కోట్లతో మరమ్మతు పనులు – నాగలాపురం వద్ద హెచ్చెల్సి పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ కాలవ



రాయదుర్గం జూన్ 6 మనంన్యూస్ : చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.35కోట్లతో హెచ్చెల్సి ప్రధాన కాలువ మరమ్మతులు చేపట్టిందని ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఏటా ఆయకట్టుదారుల కంటిమీద కునుకులేకుండా చేస్తున్న కాలువ గండ్లకు ఈ పనులతో శాశ్వత పరిష్కారం లభిస్తుం దన్నారు. డి హీరేహాల్ మండలం నాగలాపురం వద్ద జరుగుతున్న హెచ్చెల్సి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువకు సాగునీరు అందేలోపు పనులు పూర్తి చేసేలా సమగ్ర ప్రణాళిక రూపొం దించటం జరిగిందన్నారు. ఇప్పటికే 30శాతం పూర్తయ్యాయని, జూలై ఆఖరి నాటికి దాదాపు పూర్తిచేస్తామని.అప్పటికి మిగిలిన పనులు ఆగస్టు ఆఖరికి పూర్తి చేయిస్తామన్నారు. ఈ నీటి యేడాది నీటి విడుదలపై రైతులకు ఎలాంటి దిగులు అవసరం లేదన్నారు. హెచ్చెల్సి ప్రధాన కాలువకు నాగలాపురం వద్ద దాదాపు ప్రతి ఏటాగండి పడటం జరుగుతొందన్నారు. పంట కాలంలో నీటి పంపిణీకి అంతరాయం ఏర్పడి రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఈ సమస్యపై ప్రభుత్వం ఏనాడు పట్టించుకున్న పాపానపోలేదు. పైగా కాలువ పనులు 2025 మర్చి వరకు చేయటానికి వీల్లేదని మారటోరియం ఉత్తర్వు ఇచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్ర బాబుకు సమస్య తీవ్రతను వివరించామన్నారు. వైకాపా విధించిన మారటొరియంఉత్తర్వులు రద్దు చేయించమన్నారు. రాష్ట్ర అసెంబ్లీ లో సమస్యను ప్రస్తావించటంతో పాటువివిధసందర్భాల్లో ముఖ్య మంత్రి ,సంబంధిత మంత్రులకువివరించా మన్నా రు. ముఖ్యమంత్రి ఆమోదంతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడుసాను కూలంగా స్పందిం



చగా... ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్లోరూ.35కోట్లు మంజూరు చెయించారన్నారు. వీరందరి సహకారంతో కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. తుంగభద్ర నుండి హెచ్చెల్సికి ఏటా అందాల్సిన నిఖరజలాలతోపాటు అదనపు జలాల వినియో గానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.



# రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఏదీ...?

– దళిత బాలికకు ఎమ్మెల్యే, హోం మంత్రి న్యాయం చేయండి – నిందితులను కఠినంగా శిక్షించండీ – ఎంపీపీ సుబ్బర హేమలత

ఆత్మకూరు జూన్ 06 మనంన్యూస్ : దళిత వర్గానికి చెందిన బాలికపై ఆర్నెల్లుగా 14 మంది దుర్మార్గులు మూకుమ్మడిగా అత్యాచారానికి పాల్పడి నీచానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంపీపీ సుబ్బర హేమలత డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మండల కేంద్రంలోని తన కార్యాలయంలో సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కురుబ పార్వ తమ్మతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహి ంచారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆమె దుయ్యబట్టారు. రాప్తాడు నియోజకవర్గంలో సైతం అరాచకాలు పెరిగిపోయాయని రామగిరి మం డలం పేరూరు పంచాయతీ ఏడుగుర్రాల పల్లెలో దళిత కులానికి చెందిన కుటుంబం లో తండ్రిని కోల్పోయి మతిస్థిమితం కోల్పోయిన తల్లితో అనా



థగా ఉంటూ స్కూల్ కి వెళ్ళే మైనర్ బాలికను ఆరు నెలలుగా 14 మంది టీడీపీకి చెందిన వారు వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేస్తూ అత్యా చారానికి పాల్పడిన ఘటన చాలా దుర్మార్గపు చర్య అని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే కూడా మహిళ అయినా కూడా ఆమె సొంత మండలం సొంత గ్రామమైనవెంకటాపురానికి కూతవేటు దూరంలోనే ఇంత దారుణం చోటుచేసుకోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించి బాధిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సదరు బాలిక కుటుంబం గ్రామంలో లేకుండా చేసి టీడీపీ వర్గానికి చెందిన నిందితులను కాపాడే యత్నం చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయని అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితురాలికి న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాల న్నారు. మహిళా ఎమ్మెల్యే అయిన పరిటాల సునీత ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇంత దారుణం చోటుచేసు కోవడం బాధాకరమన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత కూడా దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తే గనుక దళిత బాలికకు న్యాయం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతరఫునడిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకూడదు అంటే నిం దితులకు కఠిన శిక్ష విధించాలని వారు కోరారు.

# నూతన నీటి పైపు లైన్ ప్రారంభం



హిందూపురం టౌన్ జూన్ 6 మనంన్యూస్ : హిందూపురం శాసన సభ్యులుపద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో గుడ్డం దోభీ ఘాట్ నందు నూతనంగా నీటి పైపు లైన్ ను ప్రారంభించిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్‌సంఘంశ్రీనివాసులు,పూలకుంట సర్పంచ్ మంజునాథ్. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి గుడ్డం దోభీ ఘాట్ మరియు కాలనీ ప్రజలు నీటి సమస్యతో బాధపడుతున్నారని, వారి కోసం ప్రత్యేక నీటి పైపు లైన్ వేయించడం జరిగిందని, దాంతో పాటు క్రొత్త కొళాయిలు వేసి నీటి సమస్య తీర్చడమైనది. కాలనీ వాసుల అభ్యర్థన మేరకు అదనంగా మరో నాలుగు కుళాయిలు వారం రోజులలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలోటీడీపీ నాయకులు రమణ, రాజేష్, ఫక్రుద్దీన్, బాషా,ధోభీఘాట్‌ప్రెసిడెంట్‌నారాయణప్ప,రామాంజీ,వెంకటేష్, నారాయణప్ప, శంకర, నరసింహులు, రామంజప్ప, మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రూరల్ మండలం టిడిపి కన్వీనర్ రాము జన్మదిన వేడుకలు



హిందూపురం రూరల్ జూన్ 6 మనం న్యూస్ : హిందూపురం మండలం కిరికెరె పంచాయితీ మాజీ సర్పంచ్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మండల టిడిపి కన్వీనర్ హెచ్ ఎన్ రాము జన్మదిన వేడుకలు ఎన్.బి.కె ఫాన్స్ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలోతననివాసంలోఘనంగానిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె ఫ్యాన్స్ నంబూరు సతీష్ బందారు బాలాజీ సంపత్ కుమార్ శ్రీనివాసులు ఆది రాజు టిడిపి నాయకులు నందమూరి అభిమానులు పాల్గొన్నారు

# కుందుర్పిలో ఆధార్ కష్టాలు

– ఆధార్ నమోదు కొరకు,తల్లిదండ్రులు చంటి పిల్లలతో కర్ణాటకకు వెళ్తున్నారు

కుందుర్పి,జూన్ 06,మనం న్యూస్: మండలంలో నిజవల్లి,మహంతపురం, బాసాపురం సచివాలయాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఉండేవి. ఈ సచివాలయాల్లో ఆధార్ నమోదు చేసే సిబ్బంది సెలవుల్లో వెళ్లడం తో ఆధార్ సేవలు కొరకు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక చేసేదిఏమిలేక ఆధార్ నమోదు కొరకు ప్రజలు పక్క రాష్ట్రం కర్ణాటక లోని వై ఎన్ హొసకోటే, పరశురాంపురం ప్రాంతాల్లో కి అతి కష్టం మీద ప్రజలు తమ చంటి బిడ్డలతో వెళ్లి నమోదు చేసుకొంటున్నారు. అతి త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభంఅవుతుంది కాబట్టి విద్యార్థులకు ఆధార్ సేవలు చాలా ముఖ్యమైనవి. ఈ సందర్భంగా మండలం లోని ఆధార్ సేవలకు సంబందించిన అధికారులు వెంటనే,ఆధార్ సేవలకు ప్రజలు ఇబ్బంది పడకుండా,కర్ణాటక రాష్ట్రానికి వెళ్లకుండా మండలంలోని సచివాలయల్లో ఆధార్ సేవలు ఏర్పాటు చేయాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.





## టిసిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను వేదిస్తున్న ప్రయివేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోండి

- ఎంఇఓకు ఎస్ఎఫ్ఐ వినతి




**మడకశిర,జూన్ 06,మనంన్యూస్:** టీసీలు ఇవ్వకుండా పేద విద్యార్థులను వేదిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థల వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మడకశిర ఎంఇఓ ఎం.శ్రీనివాస్ భాస్కర్‌కు ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ మండల శాఖ నాయకులు కళ్యాణ్, సందీప్,వినతి పత్రాన్ని అందించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమడకశిర మండల వ్యాప్తంగా ఉన్న ప్రవేటు విద్యా వ్యాపార సంస్థల వారు కొందరు విద్యార్థులకు టీసీ లు ఇవ్వడానికి అధిక మొత్తంలో డబ్బులుకట్టాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.కావున మండలంలోని. అన్ని ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఏది ఏమైనను పేద విద్యార్థులకు న్యాయం చేయాలని,ఎంఇఓ శ్రీనివాస్ భాస్కర్ కు వినతి పత్రం అందింది వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో. ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- అర్బన్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు
- మసీదులు, ఈద్గాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు



**అనంతపురం సిటీ ప్రతినిధి, జూన్ 6, మనం న్యూస్ :** త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నియోజక వర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణు లకు ఆయన బక్రీద్ శుభాకాంక్షలుతెలిపారు. బక్రీద్ పర్వదినం త్యాగం, సంపూర్ణ భక్తి, పేదల పట్ల కరుణను చాటుతుందన్నారు. త్యాగాలకు ప్రతీకైన బక్రీద్ ను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బక్రీద్ స్ఫూర్తితో సమైక్యత, సమానత్వాన్ని సాధిద్దాం అని పిలుపునిచ్చారు. అలాగే బక్రీద్ పండుగ నేపథ్యంలో నగరంలోని ఈద్గా, మసీదుల్లో తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## 8న హేమావతిలో సీనియర్ సిటీజన్లకు యోగా శిక్షణ తరగతులు

- ఎంపీడీఓ రామారావు



**అమరాపురం,జూన్ 06,మనంన్యూస్:** ఇదే నెల 8న ఆదివారం అమరాపురం మండలంలోని ప్రసిద్ధగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో సీనియర్ సిటీజన్లకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు తెలి పారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా హేమావతిలో ఆదివారం ఉదయం 6-30 గంటలకు నిర్వహించే సీనియర్ సిటీజన్లు యోగా శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు పాల్గొంటారన్నారు.ఆదివారం హేమావతిలో నిర్వహించే సిటీజన్లు యోగా శిక్షణ తరగతులు ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని అయన తెలిపారు. కావున మండలంలోని సీనియర్ సిటీజన్లు, ప్రజాప్రతి నిధులు,అన్ని శాఖలకు సంబందించిన అధికారులు,సిబ్బంది,సచివాలయం సిబ్బంది, ఉపాధిహామీ పథకం సిబ్బంది, పౌరులు,నాయకులు, యువకులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని యోగా శిక్షణ తరగతులను విజయవంతం చేయాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం ఏఓ ఆరాధ్య,ఇఓఆర్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలన పట్ల ప్రజల జీవితం ఎటు పోతోంది?

- ఒకరు "ప్రజా తీర్పు" అంటారు ఇంకొకరు "వెన్నుపోటు" అంటారు
- రెండు పార్టీలూ ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేస్తూ
- ప్రజల బాధలు మాత్రం ఎవరికీ కనిపించడంలేదు

**మడకశిర,జూన్ 06,మనంన్యూస్:** ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పట్ల ప్రజలజీవితం ఎటు పోతోంది? అంటూ రాజకీయ విశ్లేష కుల భావన.ఏడాది పాలన పై అధికారంలో ఉన్న కూటమి వారు ఇది ప్రజా తీర్పు అంటారు. ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ వారు ఇది వెన్నుపోటు అంటూన్నారు.ఇలా అధికార పక్షం,ప్రతిపక్షం రెండుపార్టీలవారుఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేస్తున్ననేపథ్యంలో ప్రజల బాధలు మాత్రం ఎవరికీ కనిపించడం లేదని మేధావులు,సమాజ సేవకులు ప్రశ్నించుకోవడం విశేషం.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిస్థితి ఇదే.ఉద్యోగం కోసం తల్లడిల్లుతున్న యువత,భద్రత కోసం వెయ్యి జారులా చూస్తున్న మహిళలు,తలదించుకున్న రైతులు, ధరలు లేక, మద్దతు లేక విలవిలా మంటున్న రైతాంగం.వైద్యం ఖరీదుగా మారింది,విద్య మరింత ఖర్చు అయింది,అభివృద్ధి పేప ర్లలలో మాత్రమే, గాలిలో ప్రాజెక్టులు,"సూపర్ సిక్స్" హామీలు ఏమయ్యాయి?నిరుద్యోగ యువతకు ఉద్యోగాల హామీ? లేదు.పాఠశాలకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15,000 రూపాయలు లేదు. ప్రతి రైతుకు ఏటా రూ 20,000 ఆర్థిక సాయం లేదు.ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు లేదు.రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు రూ 1500 లేదు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లేదు.ఏదైనా ఒక హామీ అయినా నెరవేరిందా? ప్రజలే చెప్పాలి! అంటూ విశ్లేషకులు చర్చించుకోవడం కన్పించింది.అభివృద్ధి అంటే కాంగ్రెస్‌పాలనగుర్తుకు వస్తుందనిప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ యువతకు టెక్నాలజీ తలుపులు తెరిచారు.ఇందిరాగాంధీరైతుకుఅండగా నిలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య, రైతు రుణ మాఫీ చేసిన మహెూన్నత నేత.అది నిజమైనపాలన. అది ప్రజల పాలన. అది కాంగ్రెస్ పాలన!మాటలు చెప్పే నాయకత్వం కాదు,పని చేసి చూపే నాయకత్వం కావాలి,మన భవిష్యత్తు మన పిల్లల భద్రత కోసం మార్పు అవసరం ఎంతైనా ఉంది.ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి నిలబెట్టాలంటే కాంగ్రెస్‌పార్టీనేతిరిగిఅధికారంలోకి తేవాలి,ఓటుతో మార్పు తీసుకు రావాలి,భవిష్యత్తు కోసం పోరాటం చేయాలిఅభివృద్ధి న్యాయం భరోసా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమంటున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## కిశోరి బాలికల వికాసం - శారీరక వ్యాయామం, క్రీడల ప్రాముఖ్యత"పై అవగాహన కార్యక్రమం



**అనంతపురంజూన్ 6 మనం న్యూస్ :** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. నాగమణి ఆదేశాల మేరకు, శింగనమల సీడీపీవో ఉమాశకరమ్మ ఆధ్వర్యంలో "కిశోరి వికాసం - శారీరక వ్యాయామం, క్రీడల ప్రాముఖ్యత" అనే అంశంపై అవగాహన కార్యక్రమం బుక్కరాయసముద్రం మండలంలోని రేకుల కుంట గ్రామ అంగన్వాడీ కేంద్రం-1 లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శారీరక వ్యాయామం క్రీడల ప్రాముఖ్యత గురించి బాలికలకు విశదంగా తెలియజేశారు. కిశోరి బాలికల సాధికారత కోసం వేసవి సెలవుల సందర్భంగా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సేవల గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో డీసీపీయు కి చెందిన సోషల్ వర్కర్ డి. వసంతలక్ష్మి, జీఎంఎస్‌కే ఎం. ఉమా మహేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి. మోహన్ బాబు, ఎంఎల్హెచ్‌పీ బి. రామ హారిక, ఏఎన్ఎం శ్రీమతి కె. నాగరత్నమ్మ, ఆశా వర్కర్ సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు స్వాతి, విమల, సుజాత, హెల్పర్లు ఎరుకులమ్మ, ఎర్రి నాగమ్మ, కిషోరి బాలికలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## వృద్ధులుకు ఇంటి వద్దకే బియ్యం అందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె జూన్ 6 మనం న్యూస్ :** యల్లనూరు మరియు పుట్లూరు మండల కేంద్రాలలోని ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోల ద్వారా వృద్ధులుకు బియ్యం సరుకులను ఇంటి వద్దకే నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందించారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యం కావాలంటే ఉపాధి కూలి పనులు మాని, బియ్యం కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండేది. ఎక్కడో దూరంగా ఊరి చివర యం.డి.యూ. వాహనాలు నిలబెట్టి, కేవలం ఒక్కపూట మాత్రమే బియ్యం ఇచ్చేవారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఎం.డి.యు. వాహనాల ద్వారా రేషన్ ఇచ్చే విధానాన్ని రద్దు చేసి, చౌక ధాన్యపు డిపోల ద్వారా నెలలో 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు బియ్యం సరుకులు పొందేందుకు విధంగా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నడవలేని, బియ్యం బరువు మోయలేని 65 సంవత్సరాల వృద్ధులు, దివ్యాంగులుకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు



అంది ంచడం జరుగుతున్నది. గతంలో కేవలం ఒకరోజు మాత్రమే బియ్యం పొందే అవకాశం ఉండేది ప్రస్తుతం 15 రోజులలో బియ్యం పొందేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులు కేటాయింపు



**హిందూపురం జూన్ 06 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మికుల రాష్ట్ర కార్యదర్శిగా బాసినేని ప్రభాకర్, అసంగటిత కార్మికులజిల్లాఅధ్యక్షులుగా బ్యాల్లా కాటమయ్యను అదే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులుగా కుటాగుళ్ళ ఖదాబకాష్ అష్రఫ్ ను అధిష్టాన వర్గం ఎంపిక చేసింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.హెచ్. ఇనాయతుల్లా సూచనల మేరకు పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశానుసారం అసంఘటిత కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు కైపువెంకట కృష్ణారెడ్డి రాష్ట్ర మైనారిటీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు యస్.దాదా గాంధీ నియమించడం జరిగింది. ఇదే సందర్భంగా నూతనంగా పదవులు పొందిన నాయకులకు డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా చేతుల మీదుగా శుక్రవారము నియామకపు పంత్రాలు అందజేశారు. ఈ శుభ సందర్భంగా కొత్తగా నియామకం పొందిన ప్రభాకర్, కాటమయ్య మరియు కుటాగుళ్ళ ఖదాబకాష్ అష్రఫ్ రాష్ట్ర అధిష్టానానికి ,జిల్లా అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీహిందూపురం కోఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు : ఇదే శుభ సందర్భంలో డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# అభం శుభం తెలియని బాలిక విషయంలో కూడా నీచ రాజకీయాలేనా?



**అనంతపురం. జూన్ 06**
**మనం న్యూస్ ప్రతినిధి :**
అభం శుభం ఎరుగని బాలిక విషయంలో కూడా నీచ రాజకీయాలు చేస్తున్నారని రాప్తాడు దేశం ఎమ్మెల్యే పరిటాల సునీత ద్వజమెత్తారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి నాయకులు కనీసం ఇంకిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో పోలీసులు అరెస్టులు చేస్తున్నారన్నారు. ఏ రాజకీయ పార్టీ, ఏ కులం వారున్నా వెంటనే చర్యలు తీసుకోవాలని తాము పోలీసులను కోరడం జరిగిందన్నారు. మహిళల విషయంలోనైనా మీ వికృత రాజకీయాలు, మానుకోవాలని వైసిపి వారికి ఆమె సలహా ఇచ్చారు. వైసీపీ నాయకులు ఇప్పటి వరకు శవాలను అడ్డు పెట్టుకుని నీచ రాజకీయాలు చేశారనుకుంటే.. ఇప్పుడు అమాయక మైనర్ బాలిక విషయంలో కూడా వికృత రాజకీయాలు చేస్తున్నారంటూ పరిటాల సునీత ధ్వజమెత్తారు. రామగిరి మండలం లోని కర్ణాటక సరిహద్దులో ఉన్న ఒక గ్రామం లో మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన సంఘటనలో టీడీపీ నేతలు ఉన్నారని.. వారిని పరిటాల సునీత వెనకేసుకొస్తున్నారంటూ వైసిపి వారు చేసిన దుష్ప్రచారంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఘటన తనకు తెలిసిన వెంటనే ఇందులో ఏ పార్టీ,ఏ కులం, ఏ మతం వారు ఉన్నా... వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తాము పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేసామన్నారు. మైనర్ బాలిక పట్ల ఇంత దారుణంగా వ్యవహరించిన వారిని ఎవరైనా వెనుకేసుకొస్తారా అంటూ ఆమె నిలదీశారు. ఇలాంటి సంస్కార హీనమైన ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ కేసులో నలుగుర్ని అరెస్ట్ చేస్తే.. అందులో ఇద్దరు వైసీపీకిచెందినవారుఉన్నారన్నారు. దీనికేం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. మనుషుల చావులతో ఎలాగో రాజకీయాలు చేస్తున్నారు.. మీ కుట్ర, నీచ రాజకీయాలకు కనీసం అమాయక బాధిత బాలికలను, మహిళల్ని అయినా వాడుకోకుండా ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈసంఘటనను జిల్లా ఎస్పీ కూడా సీరియస్ గా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

- వైసీపీ నాయకులకు కనీసం ఇంకిత జ్ఞానం ఉందా?
- మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో పోలీసులు అరెస్టులు చేస్తున్నారు
- ఏ పార్టీ,ఏ కులం వారున్నా చర్యలు తీసుకోవాలని చెప్పాం

# కస్తూరిబా రెసిడెన్షియల్ కళాశాలలలో అదనపు వసతుల భవనాలకు భూమి పూజ



**గార్లదిన్నె జూన్ 6 మనం న్యూస్** : యల్లనూరు మరియు పుట్లూరు మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (జూనియర్ కాలేజ్) రెసిడెన్షియల్ కళాశాలలో అదనపు వసతుల భవనాలకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భూమి పూజ చేశారు. ఎ.పి.యస్.యస్. నిధులు కింద 1కోట్ల60లక్షలరూపాయలతోపనులు చేపట్టారు. గత వైసీపీ ప్రభుత్వం నాడు నేడు పేరుతో మభ్యపెట్టింది తప్ప,నాణ్యమైన భవనాలును కట్టలేదని వాపోయారు.నాటిప్రజాప్రతినిధులనిర్లక్ష్యంగాసిమెంట్మూటలుగడ్డకట్టి, వృధా అయినాయి.భవనాలుశిథిలావస్థకు చేరే విధంగా చేశారు.కనీసం ప్రహరీ గోడలు నిర్మించలేదనిపేర్కొన్నారు.కేవలంఆర్భాటాలు తప్ప,చేసిందేమీ లేదని అన్నారు.

# గ్రామీణ ప్రజలకు సేవలందించాలి : రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

– మల్లాకాలువలో వాల్మీకి మహర్షి విగ్రహనికి భూమి పూజ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం జూన్ 06 మనం న్యూస్ :**
గ్రామ ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత, సమయపాలన తప్పని సరియని ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం మండలం మల్లా కాలువ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపనకు ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర, ధర్మబోధ, సమాజ సేవలను వివరించారు. తదుపరి హరీష్ బాబు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో సమావేశమయ్యారు. గ్రామ ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత, సమయపాలన తప్పనిసరి అని సిబ్బందికి సూచించారు. ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండాలన్నారు. సమస్యలు ఎదురైన వెంటనే పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలన్నారు. తదుపరి, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేరుశెనగ విత్తనాల పంపిణీ పరిస్థితిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విత్తనాల అందుబాటు, పంపిణీ విధానం, రైతులకు ఇవ్వాల్సిన సమాచారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులకు విత్తనాలు సకాలంలో, సముచితంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు బాగుంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పలువురు గ్రామ పెద్దలు, వాల్మీకులు,బీజేపీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హాకీలో సత్యసాయి జిల్లా తొలి విజయం



**ధర్మవరం జూన్ 6 మనంన్యూస్ :** హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరుగుతున్న 15వ రాష్ట్ర స్థాయి మహిళా హాకీ టోర్నమెంట్‌లో సత్య సాయి జిల్లా జట్టు తన మొదటి లీగ్ మ్యాచ్‌లో నంద్యాల జిల్లా జట్టుపై 16 –0గోల్స్ తేడాతో గెలుపొందింది. జిల్లా జట్టు తన తదుపరి లీగ్ మ్యాచ్ లు నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాలతో తలపడుతోంది. గెలుపొందిన సత్యసాయి జిల్లా జట్టును హాకీ సత్యసాయిజిల్లా అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్, సత్యసాయి జిల్లా జట్టుకు చెందిన మ్యాచ్ మేనేజర్ అరవింద గౌడ్, కోచ్ మారుతీ కుమార్ లు అభినందనలు తెలియజేశారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న గ్రామ, వార్డు సందర్శన



**పుట్టపర్తి జూన్ 6 మనంన్యూస్ :** గ్రామ ప్రజలు అందరూ కలిసిమెలిసి ఉండాలని, ఎలాంటి గొడవలు సమస్యల జోలికి వెళ్లకుండా గ్రామాలలో ప్రశాంతత నెలకొల్పే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ గారు గ్రామ వార్డు సందర్శన.. మరియు నేర నియంత్రణ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా జిల్లాలో పోలీస్ అధికారులు సమస్యాత్మకమైన గ్రామాలలో ఈ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గురువారం రాత్రి కదిరి సబ్ డివిజన్ పరిధిలోని ఎన్ పి కుంట కదిరి రూరల్ గ్రామంలో గ్రామ వార్డు సందర్శన.. నేర నియంత్రణపై, సీఐ ఎస్ఐలు తమ సిబ్బందితో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో మమేకమయ్యారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు .వాటి పరిష్కరానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల నియంత్రణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని , ఎలాంటి గొడవలకు వెళ్లకూడదని, గొడవలు ఫ్యాక్షన్ హత్యలు వంటి వాటి జోలికి వెళ్లడం వల్ల జీవితాలు చిన్న భిన్నమైతాయన్నారు వాటి వల్ల మీ కుటుంబాల పరిస్థితి పిల్లల యొక్క జీవితాలపై వీటి ప్రభావం పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కక్షలు కార్పన్యాలు వీడి ప్రశాంతమైన జీవితం వైపు నడవాలని సూచించారు. అంతేగాక తమ పిల్లలను బాగా చదివించుకొని వారి జీవితాలకు ఒక మంచి బాట వేయాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు , నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలన్నారు.ఏవైనా ఘటనలు తలెత్తితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని పోలీస్ శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తప్పక తీసుకుంటామని సూచించారు. సైబర్‌నేరాలు,శక్తి యాప్, గంజాయి తదితర వాటిపై అవగాహన కల్పించారు

# మంత్రివర్యులు కింజారపు అచ్చం నాయుడుని కలిసిన ముంటిమడుగు కేశవరెడ్డి



**గార్లదిన్నె జూన్ 6 మనంన్యూస్ :** శుక్రవారం విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చం నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి. ఈనెల అనంతపురం నగరంలో తన ప్రమాణ స్వీకారానికి రావాలని మంత్రి ని ఆహ్వానించిన ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి. అలాగే వెంకటేశ్వర స్వామి ప్రతిమని అందజేసి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి మంత్రిని కలిశారు.



# ఐయంఏ – ఐసిడియస్ సహకారంతో ఘనంగా అనుబంధ ఆహార దినోత్సవం



**హిందూపురం జూన్ 06 మనం న్యూస్:**
స్థానిక పట్టణంలో ఐయంఏ భవనంలో ఐయంఏ – ఐసిడియస్ సహకారంతో ఘనంగా అనుబంధ ఆహార దినోత్సవం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యముతో ఎదగడానికి మొదటి 6 నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. పిల్లలు 6 నెలలు వయస్సు దాటిన తరువాత తల్లి పాలతో పాటు ఇంటిలో వండిన అదనపు ఆహారము అందించడం చాలా ముఖ్యమని, మంచి పోషకాహారం ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు కేశవులు, సుప్రవీణ్, రామచంద్ర, వెంకటేశ్వర్లు, నరసింహ రావు, ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి మరియు ఐసీడీఎస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పఠన సామాగ్రి పంపిణీ



**అనంతపురం, జూన్ 06, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు పఠన సామాగ్రి అందించారు. శుక్రవారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద ఎంపిక చేసుకున్న విద్యార్థులకు విద్యాసామగ్రితోపాటు స్నాక్స్ ఎనిమిది రకాల వస్తువులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు భాగ్యలక్ష్మి, హరి కుమార్ వారి కుమారుడు కృష్ణ షిరిడి పదవ తరగతిలో 593 మార్కులు సాధించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించినట్లు తెలిపారు. విద్యార్థులకు పఠన సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో ప్రారంభ సమయంలో విద్యార్థులకు పఠన సామగ్రి అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. విద్యార్థులకు చదువుకోవాలని.. చదువు ద్వారానే ఉన్నత స్థానాలను చేరుకుంటారని సూచించారు. వీలున్న ప్రతి ఒక్కరు పాఠశాల ప్రారంభ దశలో విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుశీల, సురేష్ కుమార్, జయలక్ష్మి, నరసింహ రాజు, పావని, భవ్య శ్రీ, యషికా సాయి, లిఖిత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన



**కొత్తచెరువు జూన్ 6 మనంన్యూస్** : కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని కొత్తచెరువు బీసీ కాలనీలో డాక్టర్ గాయత్రి డిటిసి సూపర్వైజర్ అభీద్‌భాష ఆధ్వర్యంలో అవగాహన క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉన్న ఉద యము సాయంత్రముజ్వరమురావడము, బరువు తగ్గడము, ఆకలి మంద గించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చేదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి పరీక్షలుచేసి,వ్యక్తిగతశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైనజీవనంసాగించాలనికోరడమైనదికార్యక్రమములో వెంకటరమణ, సూపర్వైజర్ సావిత్రి ,మల్లికార్జున, నాగేంద్ర రాజేశ్వరి లీలావతి ఏ ఎన్ ఎం అపర్ణ,ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు, ఈశ్వరమ్మ 104, పాల్గొన్నారు.

# రాప్తాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి తెలుగు వెలుగు ప్రతినిధి శుభాకాంక్షలు



**అనంతపురం జూన్ 06 మనం న్యూస్ :** రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీకిజిల్లా తెలుగువెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ ప్రతినిధి సాంబశివ శుభాకాంక్షలుతెలిపారు.రాప్తాడువ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్‌గా దేవరకొండ సాలమ్మ, డైరెక్టర్ గాసిం డికేట్‌నగర్‌రఫీలుశుక్రవారం పదవీ ప్రమా ణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి సాంబశివ పుష్పగుచ్చాలందించిశుభాకాంక్షలు తెలియజేసారు.



# బక్రీద్ రైతుల పేదల పండుగ : ఉమర్ ఫారూఖ్ ఖాన్



**హిందూపురం జూన్ 06 (మనం న్యూస్) :** కోట్ల మంది భారతీయ ముస్లింలు ఈద్ ఉల్ అజాహ్ పండుగను భారతదేశంలో బక్రీద్ అనే పేరుతో జరుపుకుంటారు 10 శాతం ముస్లింలు మేకలు, గొర్రెలు, ఎద్దు, పోతు,ఒంటె లాంటి వ్యవసాయానికి పనికి రాని పశువుల ను ఖుర్బానీ భారత దేశంలో 40 కోట్ల ముస్లిం లు జీవిస్తున్నారు ఒక లెక్క కోసం మనం సగటు ధర 20,000 వేల రూపాయిల నుండి 50 000 వేల రూపాయల వరకు పశువును రైతుల నుండి కను గోలు చేస్తే 10లక్షల కోట్లు ఎకనామిక్ పాయింట్ ఆఫ్ వ్యూ లో చూసినట్లయితే దీని ద్వారా ఎవరు ఎక్కువ లాభపడే వారు రైతులు అనేది చూడచ్చు చైనీస్ ఉత్పత్తులు కాదు ఎమ్ఎన్ఎస్ ఉత్పత్తులు కాదు వంద శాతం దేశీయ గ్రామీణ రైతులకు ఆర్థిక పరమైన మేలు జరుగుతుంది. వీరందరూ భారత దేశంలోని గ్రామీణ రైతులు మాత్రమే ఒక రైతు సంవత్సరానికి సగటున 20మేకలను పెంచితే లక్షలాది కుటుంబాలు ప్రత్యక్షంగా ఉపాధి పొంద వచ్చు లక్షలాది మంది రైతులకు ఉపాధి లభిస్తుంది. బక్రీద్ పండుగ సందర్భంగా ఈ పశువుల పెంపక వ్యాపారానికి రూ.10లక్షల కోట్లతో ఒక వైపు దేశం యొక్క ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. మరియు దాదాపు 60 లక్షల మంది చిన్న కారు పాడి పరిశ్రమల కుటీర పరిశ్రమల రైతులకు ఉపాధి లభిస్తుంది. రైతు వ్యాపారం అనేది మతం, కులం మీద ఆధారపడి ఉండదు, కాబట్టి వివిధ వర్గాల రైతులందరూ లబ్ది పొందుతున్నారు. మేక మాంసాన్ని పేద ప్రజలు, బంధువులు మరియు స్వయంగా, 3 భాగాలుగా పంపిణీ చేస్తారు. కనీసం ఒక మేకను 20 మంది తింటారు, కాబట్టి బక్రీద్ కు 60 నుండి 80 కోట్ల మందికి ఆహారం అందుతుంది.బక్రీద్ యొక్క ముఖ్య ఆర్థిక ప్రయోజనాలు వ్యాపారం రూ.లక్షల కోట్ల మందికి ఉపాధి ఇవి కనీసపు అతి తక్కువ అంచనాలు, వాస్తవాలు పైన పేర్కొన్న దాని కంటే రెండింతలు దగ్గరగా ఉండవచ్చు గ్రామీణ భారతదేశంలో పశువులు అత్యంత ఉపాధిని పెంచడానికి జిఓఐ ద్వారా దాని వ్యాపారాన్ని ప్రోత్సహించాలి భారతదేశంలో జిడిపి మరియు ఉపాధికి దోహదపడే అత్యంత ముఖ్యమైన రంగాలలోఒకటిఈ పండుగ గురించి భేదాభిప్రాలు ఉన్న వ్యక్తులు దయచేసి ఇతర వ్యాపార కోణాలు ఉపాధి వైపు కూడా చూడండి ఉపాధి మరియు జీడీపీ పెరుగుదల గురించి తీవ్రంగా ఆలోచిస్తే ప్రభుత్వం దానిని ప్రమోట్ చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన మన భారతీయ రైతులతో దయచేసి దీన్ని భాగస్వామ్యం చెయ్యండి. అలాగే భారతదేశ రైతాంగ ప్రజలకు బక్రీద్ ఒక వరం లాంటిదినిజానికి 'బక్రీద్' పండుగ అసలు పేరు– ' ఈదుల్ – అద్ హా' అంటే – "త్యాగాల పండుగ" అన్నది. తప్పితే కొందరు ముస్లిమేతరులు భావిస్తున్నట్టు 'బక్రీద్' అంటే కేవలం మేకలూ, గొర్రెలను బలిచ్చి బిర్యానీలు వండుకు తినే పండుగ ఎంత మాత్రం కాదు పండుగలో అగత్యపరులు, అవసరార్థులు, బీదలను, మీ దగ్గరి బంధువులను, మీ ఇరుగుపొరుగువారిని కూడా మీ సంతోషంలో భాగస్వాములుగా చేసుకుని, వారికి మీకు కలిగి ఉన్నంతలో దానమిచ్చి, మీరు తినే దానిలో వారిని కూడా భాగస్వాములుగా చేసుకుని పండుగ చేసుకోవలసిందిగా ఇస్లాం ఆజ్ఞాపిస్తుంది.అందుకే ప్రతీ ముస్లిం ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగనిరతిని"పెంపొందించటానికిఒక పండుగను "దానాల పండుగ " అని.. మరొక పండుగను "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగింది సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన బలికి గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, ఎద్దు నో ఒంటెనో బలి ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. దానికి కారణం పై జంతువులలో వేటినో ఒక దానిని బలిచ్చి ఎవరికి వారు వండుకు తినటానికి కాదు. అసలుకారణం–ఆబలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన పోశాకాహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్నఉద్దేశంతో మాత్రమే,ఈ విధంగా సమాజంలో బీదలు, బంధువులు, ఇరుగుపొరుగు వారికీ జంతువును బలి ఇచ్చిన జంతు మాంసం నుండి మూడొంతుల్లో రెండొంతులు ఇవ్వటం అన్న ప్రక్రియ ద్వారా ఒక వ్యక్తిలో త్యాగనిరతిని, దాన గుణాన్ని పెంపొందించటం అన్నది వాస్తవానికి ఈ బక్రీద్ పండుగను నిర్దేశించటం వెనుక ఉన్న అసలు మౌలిక లక్ష్యం."మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (దైవ మార్గంలో) ఖర్చుపెట్టనంత వరకూ మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు" (ఖురాన్ 3:92)అమితంగా ప్రేమించే వాటిని త్యాగం చెయ్యటం? అంటే ఒక విశ్వాసి అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగలగాలి. అమితంగా ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.అమితంగా ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి.ఈ విధంగా అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు ఒక ముస్లిం... ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా–ద్వేషాలను బలి ఇవ్వాలి.అహంకారాన్ని, గర్వాన్ని బలి ఇవ్వాలి.మానుకోలేని బలహీనతలను బలి ఇవ్వాలి.చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇవ్వాలి కాబట్టి బక్రీద్ రోజు జంతు బలి ఇవ్వటం అన్నది ఒక కేవలం ప్రవక్త ఇబ్రహీం (అలై) బలికి ఒక 'గుర్తుగా నిర్వర్తించే క్రతువు అయినప్పటికీ.. దైవ మార్గంలో అమితంగా ప్రేమించే వాటిని అంటే– మనిషి అమితంగాప్రేమించే ధనాన్ని, ఆహార పదార్థాలను, వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.. దానితో పాటు ఈర్ష్యా–ధ్వేషాలను, బలహీనతలను, చెడు కోరికలను బలివ్వాలి. ఈ రకమైన త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటం అన్న ప్రక్రియకు సార్థకత చేకూరుతుంది.కాబట్టి దైవమార్గంలో ఇచ్చే జంతు బలి (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను తమ ఇరుగుపొరుగున ఉన్న ముస్లిమేతర మిత్రులతో కలిసిఅందరూసంతోషంగాజరుపుకోవాలని ఆశిస్తూ మీ అందరికీ నా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ కుల మతాల అడ్డు గోడల్ని కూలుద్దాం మత సామరస్యంపరమతసహనంసోదర భావం వసుధైక కుటుంబ నిర్మిద్దాం జైహింద్ మేరా భారత్ మహాన్ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్.

# మండలంలో షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన ఆరుగురు విద్యార్థులు



**అగళి, జూన్ 06 మనం న్యూస్ :** షైనింగ్ స్టార్ అవార్డుకు అగళి మండలం నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారులు శ్రీనివాస్ భాస్కర్,చంద్రశేఖర్ నాయుడు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన 2024- 25 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వి చందన 586 మార్కులు, ఎస్ నేహారెడ్డి 581 మార్కులు, కె విశ్వనాథ్ 573 మార్కులు, వై నందు శ్రీ 564 మార్కులు, హెచ్ మనోజ్ 557 మార్కులు, ప్రదీప్ నాయక్ 543 మార్కులు, సాధించారు. కావున ఈ ఆరుగురిని ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక చేశారన్నారు. వీరికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9న కొత్తచెరువు టీటీడీ కళ్యాణ మండపంలో నగదు ప్రోత్సాహంతో పాటు సన్మానించడం జరుగుతుందన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసిన పురం నాయకులు



**హిందూపురం జూన్ 06 (మనం న్యూస్) :** సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాల సముద్రంలో శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటనలో భాగంగా హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ నలపేట, సరస్వతీ శంకర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. నేషనల్ కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (నాసిన్) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించి మద్దతుగా నిలబడడంతో అయన మంత్రి సీతారామన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ శిక్షణా సంస్థ రాష్ట్రాభివృద్ధికి ఉపాధికి ఎంతో సౌకర్యావంతంగా ఉంటుందని పేర్కొ న్నారు. కేంద్ర మంత్రి సీతారామన్ దూరదృష్టి, నిబద్ధతకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే స్ఫూర్తిగా నిలవాలని కోరారు. అత్యంత వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాయల సీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, హిందూపురం మార్కెట్‌యార్డ్‌డైరెక్టర్ సరస్వతిశంకర్ పాల్గొన్నారు.



## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కలసిన ధర్మవరం మార్కెట్ యార్డు చైర్పర్సన్ అరుణశ్రీ



**ధర్మవరం జూన్ 06 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాకు విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను శుక్రవారం ధర్మవరం వ్యవసాయ మార్కెట్కమిటీ ఛైర్పర్సన్ అంబటి అరుణశ్రీ, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటిసతీష్కుమార్ లు కలిశారు.సోమందేపల్లి మండలం పాలసముద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్నువారుమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలందించారు. అనంతరంపరోక్షపన్నులు,మాదకద్రవ్యాలు,ధర్మవరంసమస్యలు మంత్రి దృష్టికితీసుకువెళ్లారు. ఇందుకుస్పందించినకేంద్రఆర్థికశాఖమంత్రి రాష్ట్రఅబివృద్ధికిపాటుపడతామని, సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## బక్రీద్ పండుగ నమాజ్కు సకాలంలో ఈద్గాకు చేరుకోండి

అహేలే హదీస్ జమాత్ - ప్రభుత్వ ఖాజీ అత్తవుర్ రహ్మాన్ సాబ్ పిలుపు



**రాయదుర్గం జూన్6 మనంన్యూస్ :** పట్టణంలోని ముస్లిం సోదరులు అందరూ జూన్ 7 అనగా శనివారం కనేకల్ రోడ్డు ఈద్గా మైదానంలో బక్రీద్ పార్వదినాన జరిగే ఈదుల్-అజ్హా నమాజ్ కు ఉదయం 7:00 గంటలకు ,బీటీపీ రోడ్డు ఈద్గా మైదానంలో 7:15 జమాత్ లు నిర్వహించబడును. కావున ముస్లిం సోదరులు నిర్ణితసమయానికిముందేఈద్గా మైదానానికిచేరుకోవాలనిప్రభుత్వఖాజీ సాబ్ అత్తవుర్ రెహమాన్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ తుమ్మలమారమ్మకు ప్రత్యేక పూజలు



**గుడిబండ,జూన్ 06,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ గ్రామ దేవత శ్రీ తుమ్మలమారమ్మకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన్నట్లు దేవస్థానం పూజారప్ప తిప్పేస్వామి తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు, కుంకుమర్చనలు, జరిపి, ప్రత్యేకఅలంకరణచేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం గావించారు. ఈ ప్రాంత భక్తులే కాక, కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వేలం పాటలో వారపు సంత మార్కెట్ ను దక్కించుకున్న రమేష్

**బొమ్మనహాల్ జూన్ 6 మనంన్యూస్ :** మండల పరిధిలోని శ్రీధరగట్ట గ్రామం లో వారపు సంత మార్కెట్ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా ఈవోపిఆర్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఈఓపిఆర్డి అధ్యక్షతగా వేలంపాటను ప్రారంభించారు. ఈ వేలంపాటనందు ఉప్పర రమేష్ వారపు సంత మార్కెట్ ను రూ.37 వేల 50 లతో దక్కించుకున్నారు.



# అక్షరాలపై.. రూ.లక్షల వ్యాపారమా ?




**అనంతపురం, జూన్ 6 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో చైతన్య విద్యా సంస్థల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు కుల్లాయిస్వామి, ఓతూరు పరమేష్, పాపిరెడ్డిపల్లి పృథ్వి, బీసీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు కాకుండా శ్రీచైతన్య విద్యాసంస్థలు సిబ్యాచ్, ఐకాన్, ఐపీఎల్, ఎంపిఎల్ అంటూ రకరకాల పేర్లు ఏర్పాటు చేసుకుని లక్షల రూపాయలఫీజులుతల్లితండ్రుల నుంచి దండుకుంటున్నారనిమండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు. శుక్రవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ దగ్గర ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలలో డీఈఓ ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న యూనిఫాం,స్టేషనరీడీఈఓ కార్యాల యంకి తరలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు పట్టిక వసూలు చేయకుండా తమ సొంత ఫీజును శ్రీచైతన్య విద్యాసంస్థలలో వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీచైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 8 వేల నుంచి 20 వేల రూపాయల వరకు పుస్తకాలకు డబ్బులు చెల్లించుకుని జొమా టో, స్విగ్గి పార్సిల్ లాగా విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్ల దగ్గరకు పుస్తకాలను పంపుతున్నారని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాల సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కార్పొరేట్ విద్యా సంస్థలుచేస్తున్నవిద్యా దోపిడీ.. విద్యా మాఫియాను అరికట్టడం కోసం జిల్లా విద్యాశాఖ అధికారులు

- పుస్తకాలు, యూనిఫాంల పేరుతో వ్యాపారం చేస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలు
- గోడౌన్లో పుస్తకాలను ఏర్పాటు చేసుకొని తల్లితండ్రులకు జొమాటో అమ్ముతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాలు
- డీఈఓ ఆదేశాల మేరకు డీఈఓ కార్యాలయానికి తరలింపు
- శ్రీచైతన్య విద్యాసంస్థల ఎదుట విద్యార్థి నేతల ధర్నా

ఒక ప్రత్యేకమైన కమిటీనివేసి ప్రతిరోజు విద్యాసంస్థలలో పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు,నగరఅధ్యక్షులుమంజునాథ్, నాయకులు నాని, సమీర్, బాబ్జాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు జైవర్ధన్,వంశీ,రఘు,ఏఐఎస్బినాయకులు విజయ్, ఇంతియాజ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి..

### జడ్పీ స్థాయి సంఘ సమావేశంలో జడ్పీటీసీలు డిమాండ్



**అనంతపురం జూన్ 6 మనంన్యూస్ ప్రతినిధి :** అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం మంజూరు చేయాలని పలువురు జడ్పీటీసీ లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన మొదటి (ప్రణాళిక మరియు ఆర్థిక) స్థాయి సంఘ, రెండవ (గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘం) స్థాయి సంఘ, నాలగవ (విద్యా, వైద్యం) స్థాయి, ఏడవ (పనులు) స్థాయి సంఘముల సమావేశాలు జరిగాయి. అలాగే జిల్లా పరిషత్ సంబంధిత అధ్యక్షుల అధ్యక్షతన 3వ (వ్యవసాయము) స్థాయి సంఘ, 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ, 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం) సమావేశాలు జరిగాయి. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. తమ తమ శాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు. అనంతరం పలువురు స్థాయీ సంఘ సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు నష్టాన్ని అంచనా వేయాలన్నారు. త్వరితగతిన నష్టపరిహారం అందించి రైతులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా మామిడి, అరటి రైతుల పంటల నష్టాన్ని కూడా అంచనా వేసి ప్రభుత్వ దృష్టికితీసుకువెళ్ళాలన్నారు. పంటలను నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని కోరారు. జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ కరోనా వ్యాప్తి చెందకుండా, ముం దస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు. కాగా జడ్పీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చినసమస్యలనువెంటనేపరిష్కరించవల సినదిగా సంబంధిత అధికారులను ఛైర్పర్సన్ అదేశించారు. ఈ సమావేశాలలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య, సంబంధిత స్థాయీ సంఘాలలోని జెడ్.పి.టి.సి. సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మలేరియా వ్యాధి సోకుండా ముందస్తు చర్యలు





**అగళి,జూన్ 06 మనంన్యూస్ :** మండల పరిధి లోని వద్రహట్టి గ్రామంలో శుక్రవారం మలేరియా సుబ్యూనిట్ అధికారి షమీఉల్లా, సూపర్వైజర్ నర్సారెడ్డి ఆధ్వర్యంలో దోమల నియంత్రణ కు గాను ముందస్తు చర్యగా మాలతియాన్ డబ్యుడిపి 25%మందునుపిచికారిచేయించడం జరిగింది. గత సంవత్సరం వద్రహట్టి గ్రామంలో మలేరియా జ్వరాలు సోకిన సందర్భంగా ఈ సంవత్సరం మరలా వ్యాధి వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా ప్రతిఇంటిలోని గదులలో ఈ మందును స్ప్రేయింగ్ చేయించడంజరిగింది. అదేవిధంగా ఈ మందును ఆగస్టు, అక్టోబర్ నెలలలో కూడా పిచికారి చేయించడం జరుగుతుం దని తెలియజేయడం జరిగింది.. అదేవిధంగా మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా వద్రహట్టి,అగళిలో అవగాహనకార్యక్రమాలునిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ శివానంద గ్రామ ప్రజలకు దోమల నియంత్రణ గురించి, దోమతెరలు వాడుట గురించి, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం గురించి తెలియజేస్తూ వారానికి ఒకసారి ఇంటిలోనినిలువనీటిపాత్రలనుశుభ్రం చేసి కొత్తగా నీరు పట్టడం వలన దోమల లార్వాలను అరికట్టి తద్వారా దోమల పెరుగుదలను నియంత్రించవచ్చని తెలి యజేయడం జరిగింది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా,డెంగీ, చికెన్ గునియా మెదడువాపు వ్యాధులు వాటి నివారణ చర్యలుగురించి తెలియజేయడం జరిగింది. అదే విధంగా నిలువ ఉన్న మురికి నీటిలో అబేట్ మందును వేయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెలను మలేరియా నియంత్రణ మాసం గా ప్రకటించిన సందర్భంగా గ్రామంలో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా సుబ్యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా, డాక్టర్ శివనంద, డాక్టర్ , సూపర్వైజర్ నరసారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు సుందరయ్య,రాజు, గంగిరెడ్డి, ఎంఎల్హెచ్పి రక్షిత, ఆశా జయలక్ష్మి పాల్గొన్నారు

# చింతకుంట మధుపై దాడి అప్రజాస్వామికం

### పిర్యాదు తీసుకునేందుకు ఎస్ఐ భయపడితే ఎలా – నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, జూన్ 6 మనంన్యూస్ :** జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధు పై టీడీపీ నేతలు దాడి చేయడం అప్రజాస్వామికమని నగర మేయర్ మహమ్మద్ వసీం ఖండించారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలో వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై శుక్రవారం టీడీపీ నేతలు దాడి చేశారు. విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం,వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, బాధితులు చింతకుంట మధుతోపాటు వైసీపీ నేతలతో కలసి వెళ్లి 4వ పోలీసు స్టేషన్ లో దాడి ఘటనపై పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ నగరంలోని 39వ డివిజన్ పరిధిలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో తనతో పాటు స్థానిక కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారన్నారు. అయితే కార్యక్రమం.పూర్తి అయిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు టీడీపీ పాలనలో వైసీపీ కార్పొరేటర్లు ఎలా అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారని సచివాలయ సిబ్బందిని దూషిస్తూ కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధుపై మూకుమ్మడిగా దాడి చేయడం కూటమి పాలనలో అరాచకాలకు నిదర్శనం అన్నారు. దాడి ఘటన తర్వాత 4వ పోలీస్ స్టేషన్ సిఐకి ఫోన్ చేస్తే తాను లీవ్ లో ఉన్నాను ఎస్ఐ ను కలవమన్నారని,ఎస్ఐకు ఫోన్ చేస్తే స్టేషన్ కు రమన్నారని తాము వెళ్తే భోజనం చేస్తున్నారన్నారు. 50నిమిషాలు గడిచినా ఎస్ఐ భోజనం చేస్తునే ఉన్నారని పిర్యాదు తీసుకునేందుకు భయపడే ఎస్ఐ ఇక ఉద్యోగం ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరం ప్రశాంతంగా ఉండేదని,అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఏనాడు కబ్జాలు,దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు. నేడు కూటమి పాలనలో నగరంలో అరచకాలు అధికమయ్యాయని గత మూడు రోజులుగా ప్రధాన పత్రికలలో వస్తున్న వార్తలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇటీవల తన ఛాంబర్ లోకి సైతం టీడీపీ నేతలు దౌర్జన్యంగా ప్రవేశిస్తే ఎస్పీకి పిర్యాదు చేసినా పట్టించుకోలేదని,నాడు ఎస్పీ కఠినంగా వ్యవహరించి ఉంటే నేడు ఇలాంటి ఘటనలు జరిగి ఉండేవి కాదాన్నారు. చింతకుంట మధు పై దాడి చేసిన భాద్యులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బాధితుడు చింతకుంట మధు మాట్లాడుతూ.. తన డివిజన్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ వసీం పాల్గొని వెళ్లిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు మోహన్ కుమార్,అఖిల్,ఏ ఆర్ కానిస్టేబుల్ నరేంద్ర లతో పాటు 10 మంది వచ్చి మా ప్రభుత్వంలో మీరు ఎలా కార్యక్రమాలు చేస్తారని మూకుమ్మడిగా దాడి చేశారన్నారు. భాద్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. .వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర మాట్లాడుతూ.. నగరంలో గతంలో ఎందరో ఎమ్మెల్యేలుగా పనిచేసారని,ఏ ఎమ్మెల్యే కూడా ప్రస్తుత ఎమ్మెల్యే లాగా దాడులు,దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు. అధికారిక కార్యక్రమంలో మేయర్ తోపాటు తన తల్లి అనారోగ్యం వల్ల ఆమె కుమారుడు పాల్గొంటే టీడీపీ నేతలు దాడికి పాల్పడ్డారన్నారు. కమిషనర్ సైతం కార్పొరేటర్లను పక్కన పెట్టి టీడీపీ నేతలతో అధికారిక కార్యక్రమాలు చేయించాలని చెపుతుండటం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలను ప్రజల పక్షాన వైసీపీ తరపున పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక.. బక్రీద్

### – ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలి
### – బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత



**అనంతపురం క్రైమ్ జూన్ 6 మనం న్యూస్ :** పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగంమనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడిత్యాగానికిగుర్తుగాముస్లింలుబక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవప్రసన్నంకోసంతనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీఅల్లాహ్ఆశీస్సులుఉండాలని అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ కాలవ



**డి. హీరెహాల్ జూన్ 6 మనం న్యూస్ :** మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ కాలవ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అక్కడి రికార్డులను పరిశీలించి, వచ్చిన రోగులను నేరుగా అడిగి అక్కడి వైద్య సిబ్బంది విధులలో భాగంగా రోగులకు అందుబాటులో ఉంటున్నారా లేదా, అలాగే వచ్చిన రోగుల పట్ల వారి ప్రవర్తన ఎలా ఉందో అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వచ్చిన రోగుల పట్ల ఆరోగ్య సమస్యలపై తెలుసుకుని వారికి నాణ్యమైన వైద్యం అందించి కోలుకునే విధంగా మంచి వైద్యం అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా పని చెయ్యాలని అక్కడి సిబ్బందికి సూచించారు. ఎటువంటి వైద్య సమస్యలు ఉన్న తెలియపరిస్తే వెంటనే ప్రభుత్వం సమస్య నియంత్రించే దిశగా కృషి చేస్తుందని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం నాయకులు గోవిందు వెంకటేశులు స్టోర్ శీన దేవేంద్ర నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత దుర్గం గా తీర్చిదిద్దుదాం

### ఆరోగ్యాలను కాపాడుకుందాం.. ప్రత్యేక బృందాలతో దాడులు



**రాయదుర్గం జూన్ 6 మనం న్యూస్ :** పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత దుర్గంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వినాయక సర్కిల్ నందు గల హోల్సేల్ కిరణా షాపులు, బేకరీలు, తోపుడు బండ్లు, మున్సిపల్ మార్కెట్ నందు గల వ్యాపారస్తుల అంగళ్లను ప్రత్యేక బృందంతో స్థానిక మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత దుర్గముగా తీర్చిదిద్దుటలో భాగంగా గత రెండు నెలల నుండి అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అయినప్పటికీవ్యాపారస్తులు ఎటువంటి చలనం లేకపోవడం పట్ల ఆయన మండిపడ్డారు. కావున ప్లాస్టిక్ నిషేధం అనేది ఒకరి వల్ల అరికట్టడం సాధ్యం కాదు , కావున ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఎందుకంటే 120 మైక్రన్ల కన్నా తక్కువ ప్లాస్టిక్ వినియోగిస్తున్న వ్యాపారస్తులకు అపరాద రుసుము విధించినట్టు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. భవిష్యత్తులో మరల ప్లాస్టిక్‌లో వినియోగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలను అందించారు. తనిఖీలలో 82 కేజీల ప్లాస్టిక్ ను స్వాధీనం. 120 మైక్రన్ల కన్నా ఎక్కువ ఉన్న వాటిని వినియోగించాలని అలా కాదని నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్కు వినియోగిస్తే చర్యలు తప్పవని,ఆకస్మికంగాతనిఖీలు చేపట్టే అపరాధ్యశ్యం వేసి షాప్ యొక్క ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి మీ షాపులను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించామన్నారు. కావున పట్టణ ప్రజలు అందరూ సహకరించి పట్టణాన్ని ప్లాస్టిక్ రహితరు పట్టణంగా తీర్చిదిద్దుటకు సహకరించాలని కోరారు.



# నూతన తహసిల్దార్‌గా బీ.అనిల్ కుమార్



**బెలుగుప్ప జులై 6 మనం న్యూస్:** మండల కేంద్రంలో నూతన తహసిల్దార్‌గా బి .అనిల్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. బెలుగుప్పమండలంలోఇదివరకుతహసిల్దార్ గాపని చేస్తున్న సి. షర్మిల కళ్యాణ దుర్గం ఆర్డీఓ కార్యాలయముకు బదిలీ పై వెళ్లినట్లు తెలిపారు , పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 14 రెవెన్యూ గ్రామాలలో ఐదు గ్రామాల్లో ఇప్పటికే రీ సర్వే పూర్తి అయిందని, దుద్దేకుంట గ్రామంలో రీ సర్వే జరుగుతుందని, తొందరలోనే పూర్తి అవుతుందని ,ఎలాంటి పొరపాట్ల లేకుండా రీ సర్వే పూర్తి చేస్తామన్నారు, నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కు కార్యాలయం సిబ్బంది పూలమాలవేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతుల యొక్క పురోగతి,ఆర్థిక అభివృద్దే.. మా పుష్కల్ ఆగ్రోటెక్ లక్ష్యం

### – రైతన్నల మన్నులను పొడుతున్న ఏకైక సంస్థ పుష్కల్ ఆగ్రోటెక్ – రైతన్నలరా ఆదరించండి...ఆర్థికంగా ఎదగండి – మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెని సీఈఓ...పుష్కల్ ఆగ్రోటెక్ ప్రతినిధి నరసింహా రావు

**కళ్యాణదుర్గం జూన్ 6 మనంన్యూస్ :** రైతుల పురోగతి మరియు ఆర్థిక అభివృద్దే మా లక్ష్యం అని పుష్కల్ ఆగ్రోటెక్ ప్రతినిధి, మా శివశక్తి గ్రూప్ అఫ్ సీఈఓ నరసింహ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక కొల్లాపురమ్మ దేవాలయం వెనుకాల పుష్కల్ ఆగ్రోటెక్ మందుల షాప్ ను నూతనంగా గొప్ప ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవాన్ని నరసింహ రావు చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూగత29సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రియ జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ లాంటి అబ్బుతమైన ఉత్పత్తులను రైతులకు అందించడమే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. నూతన వ్యవసాయంపై శ్రద్ద ఉన్న రైతులు వివిధ టెక్నాలజీ ని ఉపయోగిస్తూ ఉంటారని, ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధిఉందన్నారు. అలగే మా సంస్థ నూతన టెక్నాలజీ, ఉత్పత్తులను రైతులకు అందిస్తామని తెలిపారు. రైతులకు అందుబాటులోమాకంపెనీసిబ్బందినిఅవగాహన కల్పించేందుకుఅందుబాటులోఉంచుతామన్నారు. గత కొంతకాలంగా రైతులు వాడుతున్న పుష్కల్ ఆగ్రోటెక్ మందుల ఫలితాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం లోజనరల్ మేనేజర్ శివసాగర్, శ్రీనివాస్ నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**అమడగూరు జూన్ 6 మనంన్యూస్ :** వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్తి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి మరియు ఐఐటర్ శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, డాక్టర్ దూరయ్ మురుగన్ ఆమడగూరు మండల రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ఏడు వందల జిల్లాల్లో రెండు వేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి నూతన సాంకేతికత మరియు కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల పై సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాల పై పాల్గొంటున్నారని తెలిపారు. పంటల సాగులో అనువైన విత్తనాలు, రకాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడుల పై ఆధార పడి ఉంటాయి అన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుంది అని తెలియజేశారు అనంతరం భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వారు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు. అలాగే వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు, అలాగే విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు, ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, డాక్టర్ దూరయ్ మురుగన్, ఆమడగూరు మండల వ్యవసాయ అధికారి ఐ. వెంకట రమణా ఆచారి రైతు సేవ కేంద్రాల సిబ్బంది హాజరు అయ్యారు. మహమ్మదాబాద్ మరియు తుమ్మల గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.



## వైసిపి యువ నాయకుడు మృతి



**సోమందేపల్లి టౌన్ జూన్ 6 మనంన్యూస్ :** పెనుగొండ మాజీ వైసీపీ సమన్వయకర్త, సోమందేపల్లి మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన యువ నేత బాబుల్ రెడ్డి గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్కు అత్యంత సన్నిహితుడుగా ఇతనికి పేరు ఉంది. వైసీపీ పార్టీ ఆవిర్భావనంతరం 2014 శాసనసభ ఎన్ని కలలో పెనుకొండ వైసిపి పార్టీ సమన్వయ కర్తగా కొనసాగిపార్టీబలోపేతానికికృషి చేశారు. ఆ సందర్భంలో పెనుగొండ ఎమ్మెల్యే టికెట్టు దాదాపు ఖరారు అయినట్లు వైకాపా శ్రేణులు చర్చించుకున్నారు. యువ నాయకుడు మృతికి సత్యసాయి జిల్లా వైసీపీ పార్టీ సమన్వయకర్త, పెనుగొండ ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ముస్లింలు ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోండి

**గార్లదిన్నె జూన్ 6 మనంన్యూస్ :** ముస్లింలు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ గౌస్ మహమ్మద్ భాష పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ముస్లింలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా హిందూ ముస్లింలు సహకరించాలని ఆయన కోరారు.



## భక్తిశ్రద్ధలతో చిన్నారులకు అక్షరాభ్యాసం

**ఓడిచెరువు, జూన్ 06, మనం న్యూస్:** మండల సమీపంలో ని ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి, శ్రీ విద్యా గణపతిస్వామివారిసన్నిధిలోశుక్రవారం భక్తిశ్రద్ధలతో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి యేటా జ్యేష్ఠ మాసంలో తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. తృతీయ వార్షిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా శ్రీ విద్యా గణపతిస్వామివారి సన్నిధిలో స్వామివారి మూల విరాట్ విగ్రహానికి అభిషేకాలు, పుష్పాలతో అలంకరించి దీప ధూప నైవేద్యం సమర్పించి, అనంతరం పురోహితులు పంచరత్న సురేష్ శర్మ వేదమంత్రాలతో చిన్నారులకు బీజాక్షరం ఉచ్చారిస్తూ భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం శుభకార్యం నిర్వహించారు. జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోదూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో 224 మంది చిన్నారులకు తహశీల్దార్ అనంతచారి, రిటైర్డ్ ఎంపిడివో రాబర్ట్ విల్సన్, ఉపాధ్యాయులు గౌస్ లాజమ్ సమక్షంలో ఉచితంగా పలక బలపాలుఅందించినట్లుతెలిపారు. విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫక్రుద్దీన్, తెదేపా మైనారిటీ సభ్యులు చాంద్ బాషా, తెదేపా మహిళా అధ్యక్షురాలు సుహాసిని సహకారాలతో వందలాది మందికి అన్నదానంఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారికి, సుబ్రహ్మణ్య స్వామివారికి, లక్ష్మి నరసింహస్వామి వారికి, వీరబ్రహ్మేంద్రస్వామి వారికి, శివాలయాల్లో



ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు టైలర్ నిజాం,విద్యా గణపతి విగ్రహ దాత ఆర్ఆర్ బుక్ స్టాల్ రాము కుటుంబ సభ్యులు,శివాలయం నిర్మాణ దాత మహమ్మద్ రఫీ, ఆలయ సేవకులు ఆటో శీను,హెల్పర్ రవి,పూజారి కృష్ణమూర్తి, కదిరి శ్రీ వార్తా నరేష్, గురుస్వామి శేషు, ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎల్ఐసి ఆదినారాయణ నాయక్,యువసేవకులు మల్లెల రమేష్,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాలకూరు ఉమామహేశ్వరుడి ఆలయంలో కుంభాభిషేక పూజలు

### పాల్గొన్న మంత్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథి



**సోమందేపల్లి టౌన్ జూన్ 6 మనం న్యూస్ :** మండల పరిధిలోని చాలకూరు గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నందు కుంభాభిషేక పూజలు నిర్వహించారు. తమిళనాడుకు చెందిన ఆలయ ధర్మకర్త తంబి వేణుగోపాల్ దంపతులు లక్షలాది రూపాయలు వెచ్చించి ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. అందులో భాగంగా మూడు రోజులపాటు కుంభాభిషేక పూజలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మాత్యులు సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. పూజలో భాగంగా జపతప హోమాలు, ఉపమార్జన, కుంకుమార్చన, కలశ స్థాపన, నిర్వహిస్తున్నారు. వందలాది మంది భక్తులు ప్రజలు స్వామివారి పూజల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఆలయ నిర్మాణంతో పాటు,ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఆలయ ధర్మకర్త తంబి వేణుగోపాల్ దంపతులను అభినందించారు. సమస్త మానవాళి ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతోఉండాలంటే ఇటు వంటి కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధిలో తాము కూడా భాగస్వామ్యం అవుతావని పేర్కొన్నారు. పూజల్లో పాల్గొన్న వారిలో హిందూపురం పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీ రుగంటి చంద్రశేఖర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, టిడిపి సీనియర్ నాయకులు భాను కీర్తి, పెద్ద ఎత్తున భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## రాత్రి పగలు తేడాలేకుండా పనులు చేయాలి

– రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం త్వరితగతిన ఏర్పాట్లు చేపట్టాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, జూన్ 6 మనంన్యూస్ :** రతన్‌టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం రాత్రి పగలు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోనిజేఎన్టీయూఅడ్మిన్ బిల్డింగ్‌లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనుండగా, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవం కోసం అన్ని రకాల పనులు వేగవంతంగా చేపట్టాల



న్నారు. గార్డెన్ డిజైన్ నాణ్యతగా చేయాలని, అందులో డ్రిప్ ఇరిగేషన్ పెట్టాలన్నారు. అడ్మిన్ బిల్డింగ్‌లోగ్రౌండ్‌ఫ్లోర్‌మొత్తం చకచకా పెయింటింగ్,కలర్‌కోడింగ్ పనులు పూర్తి చేయాల న్నారు. భవనం లోపల మధ్యలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని, చూసేందుకు మంచిగా కనిపించాలన్నారు. భవనంలో అవసరం లేని మెటీరియల్ ని తొలగించాలని, ప్లంబింగ్ చేయా లని, టాయ్‌లెట్స్‌లోపలకూడా పెయింటింగ్ పూర్తి అవ్వాలన్నారు. ప్రతి గదికి అదనపు లైట్స్ ఏర్పాటు చేసి రాత్రిపూట కూడా పని చేయించా ల్నారు. చిన్నచిన్న ఫర్నిచర్ మరమ్మతులు చేయి ంచాలని, అనవసరమైన ఖర్చు చేయరాదని, ఉపయోగపడే వస్తువులనుఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, క్లీనింగ్ పూర్తిచేయాలని, గ్రౌండ్ ఫ్లోర్ బయట కూడా పెయింటింగ్ చేయించాలన్నారు. అవసరమైన ఏఈలను నియమించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఆర్.అండ్.బిఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి డిఈలు బాల కాటమయ్య, పద్మనాభ రెడ్డి, ఏఈలు కోటేశ్వర్ రెడ్డి, వై.కావ్య, ఎం.కావ్య, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ఉత్తమ ఫలితాల విద్యార్థులకు అవార్డులు

– షైనింగ్ స్టార్స్' పేరుతో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల ఎంపిక

**అనంతపురం జూన్ 06 మనం న్యూస్ ప్రతినిధి :** పదవ తరగతి, ఇంటర్ మీడియట్ లలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులను ప్రభుత్వం అవార్డులకు ఎంపిక చేస్తోంది.ఎంపిక అయిన విద్యార్థులకురాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 9న జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రుల ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం జరుగనుంది. 2024-25 విద్యా సంవత్సరానికి పదవ తరగతి, ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు ఇచ్చేందుకు మార్గ దర్శకాలు విడుదల చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. అవార్డుల ఎంపికకు అర్హతలు : అవార్డుల కోసం విద్యార్థులను డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, అమరావతి వారు ఎంపిక చేస్తారు. అవార్డులో రూ.20 వేల నగదు బహుమతి, మెడల్, ప్రశంసాపత్రాలు బహూకరిస్తారు.పదవ తరగతిలో 500 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థులను.. ప్రతి మండలానికి 6 గురు (ఓసీ -2, బిసి -2, ఎస్.సి -1, ఎస్.టి.-ఒకరు చొప్పున విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్మీడియట్లో 830 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థులను ఒక్కో జిల్లా నుంచి 36 మందిని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారంప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి.

## ఆత్మహత్య చేసుకున్న స్నేహితునికి ఆర్థిక సహాయం



**బెలుగుప్ప జూన్ 6 మనంన్యూస్ :** పంట లకోసం పెట్టుబడులు పెట్టి అప్పులుచేసి,అవి ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్య చేసుకున్న ఆ రైతు కుటుంబానికి అతని స్నేహితులు ఆర్థికంగా ఆదుకున్నరు. వివరల లోకి వెళితే బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన బిల్లా హనుమంత రెడ్డి అనే రైతు గత రెండునెలలక్రితంచేసినఅప్పులుతీర్చలేకఆత్మహత్యచేసుకున్నారు. ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిసి అతని స్నేహితులు మిత్రమండలి సమైక్య ద్వారా 1996 బ్యాచ్ కుసంబంధించినఒక్కొక్కరుఎంతోకొంతడబ్బులువేసుకొని22 వేల రూపాయలు హనుమంత్ రెడ్డి భార్యకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండలతెలుగుదేశం పార్టీ యువ నాయకులు బోయ బాలాజీ, కళ్యాణ దుర్గం పట్టణానికిచెందిన బిర్యాని రఘు, గంగాధర్ రెడ్డి, డిష్ తిమ్మారెడ్డి, దొడ్లో శివ, చెప్పులషాప్ కురుబ హరి, తదితరులు ఆర్థిక సాయం చేసిన వారిలో ఉన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థి



**ఆమడగూరు జూన్ 6 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండల ఆదర్శ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న వి బిందు శ్రీ అనే అమ్మాయి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు అర్హాత సాధించడం జరిగినది.దీనితో ఆ విద్యార్థికి ప్రతి సంవత్సరం 15000 చొప్పున నాలుగు సంవత్సరాలకు 60 వేల రూపాయలు అందడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్షిప్‌కు మరింత మంది విద్యార్థులు అర్హాత సాధించిన బిందు శ్రీకి వారి తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేయడం జరిగినది.

## ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరించాలి

– కేంద్ర మంత్రికి వినతి

**ఓడి చెరువు, జూన్ 06,మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి కీ ఎఫ్ సి ఆర్ ఏను పునరుద్ధరించాలని శుక్రవారం బంజారా సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళిత గిరిజనులు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఆ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఆర్డిటి సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించి ఆర్డిటి సేవలను యధావిదంగా కొనసాగించడానికి కేంద్రం సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి ఆర్డిటి సమస్యను తెలియజేయడానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి చొరవతో తెలియజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలోశ్రీనివాసనాయక్‌కృష్ణానాయక్‌నారాయణ్ నాయక్ పాల్గొన్నారు.



## సంపద సృష్టి అంటే విద్యార్థులను ఫెయిల్ చేయడమా :చంద్రశేఖర్ యాదవ్



- రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రీవాల్యుయేషన్,రీ వెరిఫికేషన్కు 66 వేల మంది విద్యార్థుల అప్లై
- పదవ తరగతి మార్కుల మూల్యాంకనంలో తప్పుల బాధ్యత పూర్తిగా నారా లోకేష్ దే
- వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం
- వారం రోజుల్లో మూల్యాంకనం పూర్తి చేయాలంటూ ఉపాధ్యాయులపై ఒత్తిడి
- సరిపడా టీచర్లను ప్రభుత్వం కేటాయించక వారి మీద తప్పులను చూపించి చేతులు దులుపుకున్న విద్యాశాఖ
- విద్యా వ్యవస్థ నిర్వీర్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- వేలాదిమంది విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కూటమి ప్రభుత్వం
- ఫెయిల్ అయింది విద్యావ్యవస్థ విద్యార్థులు కాదు

**అనంతపురం జూన్ 6 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం చేసిన తప్పిదం పదవ తరగతి మూల్యాంకనంకి సంబంధించి పరీక్షలను సరిగా నిర్వహించలేదని అందుకు బాధ్యులైన నారా లోకేష్‌ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని అలాగే ఎవరైతే విద్యార్థులు రివెరిఫికేషన్, రీకౌంటింగ్లో డబ్బులు చెల్లించిన విద్యార్థులకు డబ్బులు తిరిగి చెల్లించాలని,పదవ తరగతి మార్కులను ఆధారంగా చేసుకుని నిర్వహించే అడ్మిషన్ ప్రక్రియకు గడువు పెంచాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌కి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది తర్వాత వారు మీడియాతో మాట్లాడుతూ సంపద సృష్టి అంటే విద్యార్థులను ఫెయిల్ చేసి వారితో డబ్బులు కట్టించుకోవడమ అంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు,కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల మార్కుల అవకతవకలు అని వారం లోనే పదవ తరగతి ఫలితాలను వెల్లడించేసాం అని ఘనంగా చెప్పుకునేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమే విద్యార్థుల భవిష్యత్తుకి గ్రహ పాటుగా మారిందని మేము రికార్డులు సృష్టించాం అని గొప్పలు చెప్పుకునేందుకు పోయి చేసిన తప్పిదమే విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, వేల మంది విద్యార్థులకు మనస్థాపాన్ని మిగిల్చిందని,పదవ తరగతి అంటే జీవితంలో కీలక మలుపుగా భావించే విద్యార్థులు ఈ మార్కుల యొక్క నైపుణ్యంతోనే ఆత్మస్థైర్యాన్ని పెంచుకునే విద్యార్థులు మూల్యాంకన తప్పిదం చేసి దిద్దుకోలేని పొరపాటు ఏదైనా చేశారంటే అది మంత్రి నారా లోకేష్‌దే అంటూ కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు,ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తప్పులు దొర్లిన చరిత్ర మొట్టమొదటిసారి చూస్తున్నామని గత ప్రభుత్వంలో విద్యాభివృద్ధి జరిగితే ఈ ప్రభుత్వంలో విద్యాభివృద్ధి లాస్ట్ ర్యాంకుల్లో పోటీ పడుతుందని తెలియజేశారు జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో విద్యావ్యవస్థకి ఒక పెద్ద మచ్చ లాగా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి మూల్యాంకనం నెలకొనిందని పక్క రాష్ట్రాలు గతంలో జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని చూసి అభివృద్ధిలో పోటీ పడుతూ ఉండే కోణం ఉండేదని ఇప్పుడు విద్య వ్యవస్థను చూసి నవ్వుకునే స్థితికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దిగజారుస్తున్నారని పదవ తరగతి విద్యార్థుల మూల్యాంకనంకు సరిపడా టీచర్లను ప్రభుత్వం కేటాయించక మరి అదే టీచర్లను సస్పెండ్ చేస్తూ చేతులు దులుపుకుంటుందని మంత్రి నారా లోకేష్‌కి నిజంగా విద్యాశాఖను అభివృద్ధి పరచాలని భావిస్తే తక్షణం మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుకి పుత్రోత్సాహం ఉంటే ఆయనను వేరే శాఖ అయినా బదిలీ చేయాలని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు నగర అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థుల మీద కక్ష సాధింపు చర్యలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని మంత్రి నారా లోకేష్ వైఖరి మారాలని ప్రభుత్వం ఒక్క పదవ తరగతి మార్కుల్లోనే కాదు అన్ని మార్కుల్లోనూ తప్పులు చేస్తుందని ఇది మంచి పద్ధతి కాదని పద్ధతి మార్చుకోవాలని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి నితిన్, నిశాంత్ రెడ్డి,మహేష్ నాయక్ నగర ప్రధాన కార్యదర్శులు రాహుల్ రెడ్డి, షౌకత్ అలీ, ఫయాజ్, వడ్డే ప్రశాంత్, సాయి రెడ్డి,శేఖర్, వంశీ నాయుడు, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## పి.నారాయణపురంలోవికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**కూడేరు జూన్ 6మనంన్యూస్:** కూడేరు మండల పరిధిలోని పి నారాయణపురం గ్రామం నందు భారతీయ నూనె గింజల పరిశోధనస్థానం ,రాజేంద్రనగర్, హైదరాబాద్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,రేకులకుంట,అనంతపురంప్రాంతీయ పరిశోధనా స్థానం,కదిరి కృషి విజ్ఞాన కేంద్రం,గరుడాపురం, కళ్యాణదుర్గం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ రైతుల ఉద్దేశించి కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల నుద్దేశించి భారత నూనెగింజల పరిశోధనా స్థానం డైరక్టర్ డా,,మాతుర్,శాస్త్రవేత్తలు డా,,మంజునాథ్, సతీష్ లు ఆముదం పంటలో అధిక దిగుబడినిచ్చే కొత్త రకాలు ఐసిహెచ్ 5.మరియు 66 మేలైన యాజమాన్య పద్ధతుల గురించీ వివరించారు. డాక్టర్లు విజయ శంకర్, వెంకటేష్, చెన్నారాయుడు రైతులను ఉద్దేశించి పలు సూచనలు తెలియజేస్తూ మేలైన మెట్టసేద్య పద్ధతులను రైతులకు తెలియచేసారు. తరువాత భారత నూనెగింజల పరిశోధనా స్థానం డైరక్టర్ డా,, మాతుర్,చేతులమీదుగా పి. నారాయణపురం,కలగళ్ళ, ఇప్పేరు గ్రామ రైతులకు ఒక ఎకరాకు సరిపడా 4 కేజీల నూతన ఆముదం రకం ఐ సి హెచ్ –5 రకాన్ని ఉచితంగా రైతులకు అందచేసారు. కార్యక్రమంలోగ్రామపంచాయతీ సర్పంచ్ హనుమంత రెడ్డి, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ రైతు సేవాకేంద్ర సిబ్బంది ప్రమోద్ సాయి,రాజకుమార్, భాస్కర్ నాయక్, శ్రీలతగ్రామ రైతులు పాల్గొన్నారు...

## సంస్కృతి ప్రతిబింబించే నాట్య కళలకు ప్రోత్సాహం అవసరం





**ధర్మవరం, జూన్ 06 మనం న్యూస్ :** సంస్కృతి ప్రతిబింభించే నాట్య కళలకు ప్రోత్సాహం ఎంతో అవసరమని ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి వేసవి నాట్య శిక్షణా శిభిర రజతోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ లలిత నాట్యకళా నికేతన్ నృత్య గురువులు, నృత్య కళాకారిణులను సత్కరించి జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ భరత నాట్యం లాంటి ప్రాచీన భారతీయ నాట్య కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలన్నారు.ఇవి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. చిన్నారులు ఈ విద్యను నేర్చుకుంటూ, ప్రదర్శనలు ఇస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. చిన్నారుల్లో దాగిన ప్రతిభను వెలికితీసేలా రూపొందించిన శిక్షణా శిబిరానికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ లలిత నాట్యకళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామలాలిత్యలతో పాటు వారి శిష్యులైన 55మంది నాట్య కళాకారిణులు పాల్గొన్నారు. కేవలం45రోజుల్లోనేర్చుకున్న కూచిపూడి, భరత నాట్యం, జానపద నృత్యాలను ప్రదర్శించి అందరినీ మెప్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, ధర్మకర్తలు, ధర్మవరం రూరల్ బీజేపీ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, నాయకులు పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, నాట్య ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ వడి అనాధ ఆశ్రమంలో అన్నదానం

### మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**రాప్తాడు, జూన్ 6, మనం న్యూస్:** మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి జి. లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అమ్మ వడి ఆశ్రమంలో కేక్ కట్ చేసి అనాధలకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ బడుగు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రకాష్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని అదేవిధంగా, రాబోయే ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డి అత్యధికంగా మెజారిటీతో గెలిపించి, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పనిచేయాలనిజగన్మోహన్‌రెడ్డిమంత్రివర్గంలోప్రకాష్ రెడ్డి చూడాలని లింగారెడ్డి కోరారు.కార్యక్రమంలోనరేందర్‌రెడ్డి,హరినాథ్ రెడ్డి, రమేష్ శివ పాల్గొన్నారు.

# బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి

### ముస్లిం సోదరులందరికీ బక్రీదు శుభాకాంక్షలు- జిల్లా ఎస్పీ వి రత్న



**పుట్టపర్తి జూన్ 6 మనం న్యూస్ :** బక్రీద్ పండుగను (07)న శనివారం జరుపుకునే ముస్లిం సోదరులందరూ ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న కోరారు.మత సామరస్యానికి ప్రతిగా నిలిచే ఈ బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గోవధ చేయరాదన్నారు.జిల్లాలో బక్రీద్ పండగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కందికుంట

### నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే





**తనకళ్ళు, జూన్ 6 మనంన్యూస్ :** తనకల్లు మండలం టి.సదుం పంచాయతీ సున్నంపల్లి వారి పల్లికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి శివారెడ్డి కుమారుడు మారేపల్లి సుదర్శన్ రెడ్డి వివాహానికి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్.అదేవిధంగా కొక్కంటి క్రాస్ లో టీడీపీ నేత నూతన కొండ్ల రమేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమమానికి హాజరై వారికి వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర నాయిడు, ఈశ్వర్ రెడ్డి, సోంపాళ్యం నాగభూషన్, కావిడి ప్రవీణ్ కుమార్, పనికర్ రెడ్డి, ఉత్తన్న నాయక్, చిన్నికృష్ణ, శ్రీరాములు నాయక్, పులికంటి నరసింహులు, రామకృష్ణ, మహేష్ భాస్కర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# విత్తన వేరుశనగ 90శాతం సబ్సిడీతో ఇవ్వాలి : ఏపీ రైతు సంఘం డిమాండ్



**ధర్మవరం జూన్ 06 మనంన్యూస్ :** గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రైతులు 245000 హెక్టార్లలో వేరుశెనగ పంటను సాగు చేశారని, అయితే అతివృష్టి అనావృష్టిలతో రైతులకు పంట చేతికి అందక నష్టపోయారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ఉపాధ్యక్షులు శివన్న, జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, మండల కార్యదర్శి వెంకటస్వామి లు పేర్కొన్నారు.ఇక అరకొరగా పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గత్యంతరం లేక జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు కొంతమంది రైతులు వలసలు వెళ్లడం జరిగిందన్నారు.మరి కొంతమంది రైతులు అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ఉపాధ్యక్షులు శివన్న జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు మండల కార్యదర్శి వెంకటస్వామిలు పేర్కొన్నారు.చిన్న సన్నకారు రైతులకు వేరుశనగ కాయలు కొనుగోలు చేయడానికి డబ్బు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వేరుశన కాయలు 90శాతం సబ్సిడీతో ఇచ్చి ఎకరాకు మూడు పాకెట్ల ప్రకారం 5 ఎకరాలకు 15 ప్యాకెట్లు అందించిరైతులను ఆదుకోవాలనికోరారు.వీటికితోడు ప్రత్యామ్నాయ విత్తనాలైన కందులు, ఆముదాలు, ఉలవలు, ఇతర విత్తనాలు కూడా 90శాతం సబ్సిడీతో ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేసారు. వీటికి తోడుగా రైతుకు అన్నదాత సుఖీభవ డబ్బులు వెంటనే అందించాలని, వాటికి సంబంధించిన ఎరువులను కూడా సబ్సిడీతో ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఒకేసారి ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఒక్కొక్క రైతుకు రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# జంగాల కాలనీ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి



**గుత్తి రూరల్ జూన్ 06 మనం న్యూస్ :** గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డు జంగాల కాలనీ దగ్గరలో 3 పాఠాశాలలు, 1 కళాశాల ఉన్నందున స్పీడ్ బ్రేకర్లు లు ఎర్పాటు చెయ్యాలని శుక్రవారం మున్సిపాలిటీ కమిషనర్ జబ్బర్ మియా కి, పట్టణ సి ఐ వెంకశ్వర్లు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తాడిపత్రి రోడ్ లో గత కొంత కాలంగా సరైన స్పీడ్ బ్రేక్ లు లేకపోవడం వలన వాహనాల వేగంగా రావడం వలన పలు ప్రమాదాలు జరిగి ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు, నిన్నటి రోజున కార్తీక్ అనే యువకుడు అదే రోడ్ ప్రమాదం జరిగి మరణించడం జరిగిందని పాఠకులకు వీధితమె అధికారులకు ఎన్నోసార్లు అర్జీ లు సమర్పించిన తగిన చర్య తీసుకోనందున డివైఎఫ్ఐ గుత్తి పట్టణ కమిటీ అధర్యంలో జంగాల కాలనీ, బీసి కాలనీ వాసులతో తక్షణమే స్పీడ్ బ్రేక్ లు వేసి ప్రవ వాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ధర్నా చేయడం జరిగింది. అంతేకా కుండా పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని కొందరు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాజీవ్ గాంధీ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, గుం తకల్ రోడ్డు, గాంధీ కూడలి వద్ద భారీ వాహనాలు, ఆటోల వల్ల ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఏర్పడుతుందని ద్విచక్ర వాహనదారులు, పాద చారులకు ఎంత ఇబ్బంది కలిగేలా వాహనాలు నడుపుతున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేయడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణప్రజలుకోరుతున్నారు.ఈధర్నా లో డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఆశోక్ కుమార్, అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షులు రంగ స్వామి, చందు,గిరి ప్రసాద్, వేణు గోపాల్, అలీ పాల్గొనడం జరిగింది

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులు



**పెనుకొండ/పరిగి జూన్ 6 మనంన్యూస్ :** స్థానిక నియోజక వర్గం పరిదిలో పరిగి మండలం మోద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించినారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ పరీక్షలలో 8 వ తరగతి చదువుతున్న కే.సి.శిరీష మరియు జి.ఎస్. చిరై ఉత్తీర్ణత సాధించారు. వీరికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్షిప్ అందిస్తుంది. విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిఉమాదేవి, ఉపాధ్యాయులు రాజశేఖర్, గురు రాజారావు, రామారెడ్డి, మదనమోహన్ రెడ్డి, నారాయణస్వామి, తదితరు ఉపాధ్యాయులు అభినందించారు.



# పార్టీని బలోపేతం చేస్తాం - స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధిస్తాం

### టిడిపి కన్వీనర్ వెల్లడి



**హిందూపురం జూన్ 06 (మనం న్యూస్) :** చిలమత్తూరు మండలంలో టిడిపి నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని చిలమత్తూరు మండలం టిడిపి తాజా కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు పేర్కొన్నారు,ఈ సందర్భంగా మండల్ టిడిపి కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా నాయకులు కార్యకర్తలుఆయనకు పూల బొకాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి బలోపేతంతో పాటు ప్రభుత్వపరంగా ప్రజా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశానని తాజా మండల్ టిడిపి కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు తెలిపారు, తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మండల్ కన్వీనర్‌గా నియమిం చడంచాలా సంతో షమని ఇందుకుఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు,తనపై ఎంతో నమ్మ కంతో కన్వీనర్ పదవి ఇవ్వడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆశయానికి అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు,మండల్ సీనియర్ నాయ కులు, కార్యకర్తలు సలహాలు సూచనలు మేరకు గత వైసిపి అరాచక పాలన గూర్చి , ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమం, ప్రజాభివృద్ధి గూర్చి ప్రజలకు అవగాహన కల్పించి పార్టీనిబలోపేతంచేస్తూరాబోవు సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయ డంక మ్రోగించే విధంగా కృషి చేస్తానన్నారు.

# మార్కెట్ ఆదాయాన్ని పెంచండి...రైతులకు ఉపయోగపడే పనులు చేయండి

### హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి



**అనంతపురం జూన్ 06 మనం న్యూస్ ప్రతినిధి :** వ్యవసాయ మార్కెట్ అదాయాన్ని పెంచి, రైతులకు ఉపయోగపడు పనులు చేయాలని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె. పార్థసారధి సూచించారు. శుక్రవారం జరిగిన రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా నూతన కమిటీకి కొన్ని సూచనలు చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎక్కువగా ఉందని ఇక్కడ మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే వనరులు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో కమిటీ సభ్యులు దీనిపై దృష్టి సారించి వ్యవసాయ మార్కెట్ యార్డు ను అభివృద్ధి చేసే విధంగా చూడాలన్నారు. తద్వారా వచ్చిన డబ్బును రైతుల కోసం ఖర్చు చేయాలని సూచించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాక్షస రాజ్యం సాగిందన్నారు. ఎక్కడా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా దాడులు అరెస్టులతో రెచ్చిపోయారన్నారు. అందుకే వారిని ప్రజలు పక్కన పెట్టారన్నారు. వారు చేసిన పని వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుని త్వరలోనే పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు మీరు తీసుకొస్తారన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు కూడా ఎక్కువగా వస్తున్నాయని మన పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

## లయన్ క్లబ్ అధ్యక్షుడిగా చాంద్ భాషా ఎంపిక



**కనేకల్ జూన్ 6 మనం న్యూస్ :** లయన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా యు. చాంద్ బాషా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.శుక్రవారం మండల కేంద్రంలో లయన్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఏకగ్రీవంగా ఎంపిక అయిన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు ఇలా అధ్యక్షులు యు. చాంద్ బాషా,ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా( కనేకల్లు ), నరేంద్ర( హనుమాపురం ), ముఖ్య కార్యదర్శి కె. ఆదినారాయణ( కనేకల్ క్రాస్ ), జాయింట్ కార్యదర్శి టి. అశోక్ కుమార్( మాల్యం), ట్రెజరీ కె. గోపాల్, జాయింట్ ట్రెజరీ జి. షేక్ హుస్సేన్, క్లబ్ మెంబర్ షిప్ చైర్మన్ యు. ఆనంద్ రాజు, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ మహేష్ బాబు, క్లబ్ చైర్ పర్సన్ బాబు( హనుమాపురం ), క్లబ్ మార్కెటింగ్ కమ్యూనికేషన్ బి. టి. రమేష్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ శరభన గౌడ్, డైరెక్టర్ లు శర్మ ఖాన్, సురేష్,డా. రంగయ్య, రామంజి (హనుమాపురం ), క్లబ్ మెయింటర్ మాబు సాబ్ లను ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చాంద్ భాషా మాట్లాడుతూ లైయన్స్ సేవలను మరింత విస్తృతపరుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకొల్లాపురి మహాలక్ష్మీ రథోత్సవం



**బొమ్మనహాల్ జూన్ 6 మనంన్యూస్ :** మండలంలోని తారకాపురం గ్రామంలో వెలసిన శ్రీకొల్లాపురి మహాలక్ష్మీ అమ్మవారి రథోత్సవం శుక్రవారం సాయంత్రం గ్రామ పెద్దలు ప్రజలు గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భారీ జన సంద్రోహం మధ్య రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేకువ జమున గంగజలం తీసుకొచ్చి మహాలక్ష్మీ అమ్మ వారికి అభిషేకించి పూజ నిర్వహించారు. ఈ మేరకు గోరవయ్యలతో నాట్యం సందడి, నందికొలు, వీరభద్ర కుణిత, మహిళా విరకాశి వంటి నాట్యాల తో శ్రీ కొల్లాపురి మహాలక్ష్మీ రథోత్సవం లో అలరించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్ర, కర్ణాటక, చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై నబి రసూల్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను బహిష్కరిద్దాం

**రాయదుర్గం జూన్ 6 మనంన్యూస్ :** సంప్రదాయం పేరిట మూడ నమ్మ కాలఊబిలో చిక్కుకొని ఆడుతూ పాడుతూ చదువుకునే వయసులో బాలికలకు వివాహాలు చేయడం దుర్మార్గమని వాటిని బహిష్కరించాలని ఉప ఆరోగ్య విద్యాధికారి కించే లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని కదిరంపల్లి గ్రామంలో కిషోరీలకు బాల్యంలో వివాహాల వల్ల జరిగే అనర్థాలుచట్టనిబంధనలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలు చెబుతూ తల్లిదండ్రులు బాలికలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం క్షమించరాని నేరమన్నారు.అలాంటితల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం శిక్షలు ఉంటాయి, బాల్యంలో వివాహాలు చేస్తే బాలికలు తల్లిదండ్రులను ప్రశ్నించాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని, 1098కిఫోన్‌చేసితెలపాలని బాలికలకు సూచించారు . తాము చదువుకుంటామని చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని తల్లిదండ్రులకు తెలుపుతూ నినాదాలుచేశారు.ఈకార్యక్రమంలోఆరోగ్య పర్యవేక్షకులు రామాంజనేయులు, సుజాత ఆరోగ్య కార్యకర్త కొల్లమ్మ అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిర్యాదులపై స్పందించకపోతే అధికారులపై చర్యలే



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 06 మనం న్యూస్ :**
అనంతపురం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ కి వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలు, వాటి పరిష్కారంపై వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాదృచ్ఛికంగా (ర్యాండం) సీఎం కార్యాలయం నుంచి వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీదారురాలికి జిల్లా కలెక్టర్ ఫోన్ చేశారు.ఈ సందర్భంగా నేను మీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతున్నాను.. మీరు ఏమని అర్జీ పెట్టారు, మీకు ఏమైనా ఎండార్స్మెంట్ వచ్చిందా, మీ అర్జీ గురించి మీకు ఎవరైనా మాట్లాడారా, వీఆర్వో, తహసీల్దార్ ఏం చెప్పారు, మీ అర్జీకి పరిష్కారం చూపించారా, ఎప్పటిలోపు పరిష్కారం చూపిస్తారు అనేది సమయం చెప్పారా, తదితర వివరాలను ఆరా తీశారు. అర్జీదారురాలి తనయుడు మాట్లాడుతూ మా అమ్మ పేరు మీద కొంత భూమి ఉంది, ఆ భూమి జాయింట్ ఎల్పీఎంలో ఉంది, దానిలో ఆమె భాగం ఆమెకు ఆన్లైన్ లో ఎక్కించాలని అడగడం జరిగిందని, మాకు పరిష్కారం చూపించలేదని, విఆర్ఓ, తహసీల్దార్లతో మాట్లాడిన స్పష్టంగా వివరించలేదని, ఈ విషయమై సీఎం కార్యాలయంలో అర్జీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత గ్రామ విఆర్ఓ, ఆ మండల తహసీల్దార్ లతో మాట్లాడారు. మీకు సంబంధిత సమస్యపై అవగాహన ఉందా, ఎప్పటిలోపు సమస్య పరిష్కారం చేయగలుగుతారు, అడిగిన దాని ప్రకారం చేయడానికి వీలు అవుతుందా, అవ్వదా, అర్జిదారురాలికి ఏం చెప్పారు, మొత్తం సమస్య గురించి విఆర్ఓ చెప్పారా లేదా, తదితర వివరాలు ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి సమస్య పరిష్కారం అయినట్లు తెలియడం లేదన్నారు. ఈ సమస్యకు సరిగా పరిష్కారం చూపలేదని, ఎన్ని రోజుల లోపల దీనిని పరిష్కారం చేయగలుగుతాము, చేస్తామా, చేయలేదో చెప్పలేదని, వివరాలు కూడా అర్జీదారురాలికి పూర్తిగా చెప్పలేదని, సరైన సమాచారం వారికి ఇవ్వలేదని, సమస్యను సమగ్రంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశం లేదని, ఇందుకు మీపై చర్యలు ఉంటాయన్నారు. అధికారులపై చర్యలు :సీఎం కార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి సమస్యను పరిష్కరించని సంబంధిత విఆర్వో, తహసీల్దార్ లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీని క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేసి ఫోటో కూడా అప్లోడ్ చేయలేదని, నిర్ణీత సమయంలోపు పరిష్కారం చేయలేదన్నారు. సంబంధిత అర్జీకి సంబంధించి నివేదికను జాయింట్ కలెక్టర్ కి పంపించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత గ్రామ విఆర్ఓకి కాషన్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. సంబంధిత మండల తహసిల్దార్ కు సోకాజ్ నోటీస్ జారీ చేయాల న్నారు. పిజిఆర్ఎస్ తహసీల్దార్‌కి కూడా షోకాజ్ నోటీస్ ఇవ్వాలన్నారు. సీఎంకార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారంచూపించాలనిజిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్లానాయక్, పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

- పిజిఆర్ఎస్ అర్జీలకు సమగ్రంగా పరిష్కారం చూపాలి
- అనంతపురం పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ నుంచి యాదృచ్ఛికంగా సీఎం కార్యాలయం పిజిఆర్ఎస్ అర్జీదారునికి ఫోన్ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- మీ సమస్య పరిష్కారమైందా అంటూ అర్జీదారుడితో ఆరా
- గ్రామ వీఆర్వో, తహసీల్దార్లతో వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్
- పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి సమగ్రంగా పరిష్కారం చేయని తహసీల్దార్ కు షోకాజ్ నోటీస్ జారీ
- విఆర్ఓకు కాషన్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అదేశం

# మలేరియా నివారణ మాసోత్సవాలు , అతిసారము పై అవగాహన



**పుట్టపర్తి జూన్ 6 మనం న్యూస్ :** పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జగరాజుపల్లిగ్రామంలో శుక్ర వారం సామాజిక ఆరోగ్య అధికారి నగేష్ ,మలేరియా నివారణ మాసొత్సవాలు , అతిసారము పై అవగాహన నిర్వహించారు ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగిం చాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ,యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించారు, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడాలని, దోమకాటు పెను ప్రమాదమని,నీటి నిల్వలు, దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపారు, . రోజుకు ఒక మనిషికి 3 సార్ల కన్నా ఎక్కువ సార్లు ఆకస్మికంగా నీరు లాగా మలవిసర్జన చేసిన అతి సారము అందురని విరేచనం నీళ్లలాగా కావడం, వికారం , వాంతులవ్వడం, డీహైడ్రేషన్ కు గురికావడం,కాళ్లు, చేతులు లాగడం,జ్వరం,అలసట కళ్లు తిరగడం,నోరు ఎండిపోవడం,చర్మం పొడిబారడం,తీవ్రమైన కడుపునొప్పి , పొత్తి కడుపు నొప్పి వంటి లక్షణాలు సైతం కనిపిస్తాయని వైరస్, బాక్టీరియల్ ఇతర పరాన్నజీవుల ద్వారా వ్యాపించే అంటువ్యాధులు, కలుషితమైన నీరు త్రాగడము జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ఆహార పదార్థాలను తినడం, బహిరంగ మల విసర్జన కూడా డయేరియా విజృంభించడానికి ఒక ముఖ్యమైన కారణం అని అతి సారము సమస్యతో బాధపడే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆల్కహాల్, కాఫీ, కార్బొనేటెడ్ పానీయాలతో పాటు, వేయించిన ఆహార పదార్థాలు వేపుళ్లను తీసుకోకూడదు, తీపి పదార్థాలు, తేనె, ద్రాక్షపళ్లు, పప్పులు, చెర్రీలూ మరియు స్వీట్లు, చాక్లెట్లు వంటివి తినకుండా ఉండడం మంచిది,వేడిగా లేని పదార్థాలను తినడం, కలుషిత నీటిని తాగడం మానుకోవాలి,వీలైనంత వరకు వీధి వ్యాపారులు ఫుడ్, మంచి నీళ్లతో కాచిన సగ్గుబియ్యం జావ, ఓట్సు మీల్, పల్చటి మజ్జిగ, గంజి లాంటివి తీసుకోవచ్చు డైయేరియా బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం అని తెలియపరచడమైనది ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో యంపి హెచ్ ఈ ఓ గఫూర్ , యస్ యూ ఓ రమణయ్య, ఆరోగ్య కార్యకర్త ప్రమీల ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

# మున్సిపల్ భూమిని హరితభూమిగా అభివృద్ధి చేస్తాం

**- నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు**



**ధర్మవరం, జూన్ 06 మనం న్యూస్ :**
మునిసిపల్ భూమిని హరిత భూమిగా అభివృద్ధి చేస్తామని నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ సమీపంలో ఉన్న రెవిన్యూ కాలనీ ప్రజలు తమ నివాస ప్రాంతానికి ఆనుకుని ఉన్న 91 సెంట్ల మున్సిపల్ భూమి ఆక్రమణకు గురవుతోందన్న ఆందోళనతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుని కలిసి భూమిని రక్షించమని విన్నవించారు. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన హరీష్ బాబు, పట్టణ మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి శుక్రవారం సంబంధిత ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం,అత్యవసర భద్రతా చర్యలుగా ఫెన్సింగ్ పనులను తక్షణమే ప్రారంభించారు. ఆ భూమిని ఆక్రమణల నుండి రక్షించే చర్యలు చేపట్టారు. దీనితో పాటు, ఆ భూమిని హరిత భూమిగా అభివృద్ధి చేసే దిశగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజల సొమ్ము అయిన మున్సిపల్ భూములు ఎవరి స్వప్రయోజనాలకు బలి కాకూడదన్నారు.. భవిష్యత్ తరాలకు హరిత వాతావరణం అందించేందుకు ఈ స్థలాన్ని పరిరక్షించి, పచ్చదనంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మంత్రికార్యాలయసిబ్బంది,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.